


మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 336 | కర్నూలు | మంగళవారం జనవరి 06 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సరికాదు

**ప్రపంచంలో తెలుగుజాతి నంబర్ వన్‌గా ఉండాలి**
**ఎన్టీఆర్ వచ్చాకనే ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు రాక**
**కాళేశ్వరం కట్టినా తాము అడ్డుచెప్పలేదు**
**వృథా జలాలనలు ఉపయోగిస్తేనే మేలు**
**కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు నేనే పూర్తి చేశా**
**ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు వెల్లడి**







గుంటూరు,జనవరి5(శ్రీచక్ర) తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉన్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభ లో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులు ఇచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు.

# గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

## తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం



అమరావతి,జనవరి5(శ్రీచక్ర) : అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేశ్ కుమార్ ఆదేశించారు.

# గవర్నర్ నజీర్‌కు లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి,జనవరి5 (శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఆరోగ్యం ఆరోగ్యంతో మరింత కాలం జీవించాలన్నారు. దేశానికి మరిన్నీ ఏళ్ల పాటు సేవా చేయాలన్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్ మరింత కాలం ప్రజా సేవలో కొనసాగాలని



ఆకాంక్షించారు. రాజ్యాంగంపై లోతైన అవగాహన, జ్యూడిషియరీలో విశేష అనుభవం ఆయనకు ఉందన్నారు. గవర్నర్ గారి స్థిరమైన నాయకత్వంలో రాష్ట్రంలో సాధికారతతోపాటు ప్రజాస్వామిక సంస్థలు బలోపేతం అవుతాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా గవర్నర్‌కు లోకేశ్ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి

**విశాఖపట్నం రిఫైనరీ అందుబాటులోకి కొత్త రెసిడ్యూ అప్‌గ్రేడేషన్**
**కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పురి ట్వీట్‌కు సిఎం చంద్రబాబు రీ ట్వీట్**

అమరావతి,జనవరి5(శ్రీచక్ర) ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి సాధించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖపట్నం రిఫైనరీ ఆధునికీకరణ ప్రాజెక్టు లో కొత్త రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మూడు రియాక్టర్లలో ఒకటిగా ఏర్పాటు అయిందని వెల్లడించారు. ప్రాంతీయ ఇంధన అవసరాలకు ఇది సమగ్ర పరిష్కారమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతమిస్తోందని తెలిపారు. దేశ ఇంధన భద్రత బలోపేతమే లక్ష్యంగా పని చేస్తోందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తూర్పు తీర ప్రాంతం ప్రపంచస్థాయి రిఫైనింగ్ హబ్‌గా అవతరించనుందని పేర్కొన్నారు. ఈ



మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'వేదికగా కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి పెట్టిన ట్వీట్‌ను రీట్వీట్ పెట్టారు సీఎం చంద్రబాబు.విశాఖపట్నం రిఫైనరీలో రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ విజయవంతంగా ప్రారంభమైందని కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి వ్యాఖ్యానించారు. దేశ ఇంధన భద్రత దిశగా భారత్ మరో కీలక మైలురాయి సాధించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఈ కీలక మౌలిక వసతి ప్రాజెక్టు ఆత్మనిర్భర్ భారత్‌కు బలమైన అడుగని చెప్పుకొచ్చారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రాజెక్టు అమలు అయిందని వివరించారు. ఫెసిలిటీ అత్యాధునిక ఇంజినీరింగ్ అద్భుతమని హర్దీప్ సింగ్ పూరి చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అత్యంత భారీ ఇంజినీరింగ్ బ్లాక్స్‌లో ఒకటని వెల్లడించారు.

# మాతృభాషే మన శ్వాస కావాలి

**అమ్మ భాషను మరచిపోవడం సరికాదు**
**తెలుగు మహాసభల్లో వెంకయ్యనాయుడు**



గుంటూరు,జనవరి5 (శ్రీచక్ర) : తెలుగు భాష సజీవంగా ఉంచేందుకు ఎంతో మంది కృషి చేశారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు. మనమంతా తెలుగువారమై ఉండికూడా తెలుగు మాట్లాడక పోవడం సరికాదన్నారు. తెలుగు అమ్మ భాషని అన్నారు. గుంటూరులో మూడో తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. గొప్పవారంతా తమ మాతృభాషలో చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెంకయ్యనాయుడు తెలిపారు. రామాయణ కాలంలోనూ తెలుగు భాష ఉందని ఇటీవల కొన్ని ఆధారాలను గుర్తించారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. 'నన్నయ్య, తిక్కన్న, వేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, ఎన్టీ రామారావు, రామోజీరావు.. ఇలా చాలా మంది మహనీయులు తెలుగు భాష ఉన్నతి కోసం శ్రమించారు. తెలుగువారు అయ్యుండి తెలుగు మాట్లాడకపోతే ఏదో లోపం ఉన్నట్లే లెక్క. అమ్మ అంటే అంతరాళం నుంచి వస్తుంది. అదే మమ్మీ అంటే నోటి నుంచి మాత్రమే వస్తుంది. మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృమూర్తిని మరచినవారు పరిపూర్ణ మానవుడు కాదు. ఈతరంలో తెలుగు భాష నేర్చుకోవాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషనే మాట్లాడాలన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కూడా మాతృభాషలోనే చదువుకున్నారు.

# 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**రైతుల ఖాతాల్లో 9 వేల 300 కోట్ల రూపాయలు జమ**
**వైసీపీ దళారీ వ్యవస్థతో రైతులకు అనేక ఇబ్బందులు**
**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్**



అమరావతి,జనవరి5 (శ్రీచక్ర) రాష్ట్ర వ్యాప్తంగా ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకోవాలని హితవుపలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్దాలు చెప్పుకుంటూ పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఓఎన్‌జిసి పైప్‌లైన్‌లో గ్యాస్ లీక్

**భారీగా ఎగిసిపడ్డ మంటలు**
**అప్రమత్తం అయిన అధికారులు**



అంబేద్కర్ కోనసీమ,జనవరి5(శ్రీచక్ర) : మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడ్డాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకు న్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది.

# ప్రజలకు ఆర్థిక భరోసా ఇస్తున్నాం

**సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన మంత్రి కందుల**

భీమవరం,జనవరి5 : ప్రజారోగ్యానికి ఆర్థిక భరోసానిచ్చి, ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఆరోగ్యకోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. సోమవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో అనారోగ్యం బారిన పడిన 61 మంది బాధితులకు రూ.44,80,458 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా 57 మందికి రూ.31,80,458 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ.3 లక్షల చొప్పున ముగ్గురికి రూ.9 లక్షల ఆర్థిక సాయం, అదే విధంగా రూ. 4 లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమన్నారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో ఇంతవరకు సీఎం సహాయ నిధి కింద 556 మందికి రూ.4 ,09,17,825 లబ్ది చేకూర్చామని వెల్లడించారు.

శ్రీచక్ర
మంగళవారం జనవరి 06 2026

# సంపాదకీయం

## ఇండోర్ ఘటన కనువిప్పుకావాలి

ఏమాత్రం ఆలోచన ఉన్నవారైనా సరే, మంచినీళ్ల పైప్‌లైన్ మీద మరుగుదొడ్డి కడతారా? ఇంటింటికీ సరఫరా అయ్యే నీటిలో మురుగు నీరు వచ్చిన కలుస్తుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు? అలా కట్టిన మరుగుదొడ్డి గుంత నుంచి పెల్లుబికిన వ్యర్థ జలాలు, ఆ టాయిలెట్ కింద నుంచి వెళ్తున్న ప్రధాన తాగునీటి పైప్‌లైన్‌లో కలవడంతో ఇండోర్‌లో విషాదాన్ని మిగిల్చింది. జీవితాన్ని సంతోషంగా గడపాలంటే ముందు ఆరోగ్యం బాగుం డాలి. ఊరికే జబ్బు పడకూడదంటే జనావాసాల్లో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా ఉండడంతో పాటు ప్రతిఒక్కరూ సురక్షితమైన తాగునీటికి నోచుకోవాలి. ఈ రెండు కరువైన చోట రోగాలు విజృంభించి అకా ల మరణాలకు మూలమవుతాయి. మన దేశంలో చాలా మందికి కనీసం మంచినీరు అందించలేని పరిస్థితుల్లో చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడం ఆలోచించాల్సిన విషయం. ఒక పక్క భారత్ త్వరలో ప్రపంచంలోనే అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుంది అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ సరైన తాగునీటి కోసం కొట్లాడుతున్న పరిస్థితి కానీ, తాగునీటికి సరైన వసతి లేని గ్రామాలు, పట్టణా లు ఇప్పటికీ దేశంలో చాలానే ఉన్నాయి. దేశంలో దాదాపు ప్రతీ ఏటా 37.7 మిలియన్ల మంది నీటి సంబంధించిన వ్యాధు లతో కాలగర్భంలో కలిసిపోతున్నట్లు తెలుస్తోంది. సగటున దేశంలో రోజూ 585 మంది కలుషిత నీరు తాగడం వలన, నీటి సంబంధించిన వ్యాధులతో మరణిస్తున్నారు అని పలు నివేదికలు పేర్కొంటు న్నాయి. ఇటీవల కాలంలో మహారాష్ట్ర, కర్ణాటక, కేరళలో వరుసగా కలుషిత నీటి ఉదంతాలు చోటుచేసుకోగా తాజాగా స్వచ్ఛ నగరంగా పేరు పొందిన ఇండోర్‌లోని భగీరథ్‌పుర ప్రాంతంలో కలుషిత నీరు తాగడం వల్ల సుమారు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. ప్రజల ప్రాణాలకు కలుషిత వ్యర్థాలతో ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలేదనని గుర్తు చేస్తూ ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ 2010లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన పరిసరాలను మానవ హక్కుల్లో అంతర్భాగంగా గుర్తించింది. కానీ నిర్లక్ష్యంలో తేలియాడుతున్న అధికార యంత్రాంగం కారణంగా వ్యక్తిగత, గృహావసరాలకు తగినంత మంచినీటిని నిరం తరం పొందే హక్కు జన భారతానికి ఉన్నా లేనట్లుగానే అనిపిస్తున్నది. వరుసగా ఎనిమిదేళ్లపాటు దేశంలోనే శుభ్రమైన నగరంగా పురస్కారాలు పొందిన ఇండోర్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే.. చెత్త, మురుగునీటికి ఆవాసాలుగా పేరు పడ్డ హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, తిరుపతి, తదితర నగరాల పరిస్థితి ఏమిటనేది ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. ఏటా 3.77 కోట్ల మంది భారతీయులు కలుషిత నీళ్లలో నుంచి పురుడు పోసుకునే జబ్బుల బారినపడుతున్నారు. 15 లక్షల మంది పిల్లలు డయేరియాతో చనిపోతున్నారు. జల కాలుష్యంతో ప్రజల అనారోగ్యం దెబ్బతింటుండడంతో దేశం ఏడాదికి 7.3 కోట్ల పనిదినాలను నష్టపోతుంది. దానివల్ల భారత్‌కు సంవత్సరానికి 60 కోట్ల డాలర్ల ఆర్థిక నష్టం సంభవిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ నేటికీ అందరికీ కనీసం విద్య, వైద్యం అందుబాటులో లేదు. అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉంది. ఇక మహిళల్లో బహు తక్కువ అక్షరాస్యత ఉన్న మాట వాస్తవం. దేశంలో చాలా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ 'లిక్కర్ కిక్' పైనే ఆధారపడి ఉండడం చాలా దురదృష్టకరమైన విషయం. ఏ ప్రభుత్వాలైన ఆ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవాలి. కానీ మన ప్రభుత్వాలు ముఖ్యంగా పండగ వేళల్లో, ప్రత్యేక రోజుల్లో మద్యం ఎక్కువగా ఉత్పత్తి చేయడంతో పాటు ఆ మద్యాన్ని బాగా సేవించి, ప్రభుత్వాలకు ఆదాయం పెరగడానికి వీలుగా టైం పొడిగింపు ద్వారా ఎక్కువ మంది తాగుబోతులును తయారు చేసే ప్రయత్నం జరుగుతున్నది. తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి. దేశం అభివృద్ధి, ఔన్నత్యం ఆ దేశ ప్రజల నైపుణ్యాలపైన ఆధారపడి ఉంటుంది.. ఉత్పత్తి రంగంలో, సేవా రం గాల్లో ప్రజలు పాలుపంచుకోవడం ద్వారా దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుంది... మన పాలకులు కలలు కంటున్న వికసిత్ భారత్ సాధ్యం కావాలంటే, ప్రభుత్వాలు ప్రజల కనీస అవసరాలు తీర్చుకోవడానికి అవసరమైన విద్యను అందించాలి.. వైద్య రంగా న్ని బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. వలసలు తగ్గించాలి.. ఓటు బ్యాంకు రాజకీయాలు మానాలి. ఎప్పుడూ ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత, సంక్షేమ పథకాలుపై ఆధారపడి బతికే జీవితాల నుంచి బయట పడేందుకు చర్యలు చేపట్టాలి. ఆ విధంగా ప్రభుత్వాలు ప్రజల జీవన స్థాయి మెరుగు పరిచే ఆశయాలను రూపొందించుకుని, ప్రతీ నూతన సంవత్సరం నూతన విధానాలు ద్వారా ప్రజల తలసరి ఆదాయం పెరగడానికి కొత్త కొత్త ప్రాజెక్టులు రూపొందించి వాటిని అమలు చేయాలి. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే కలుషిత వ్యర్థాలకు చెక్ పెట్టే ప్రయత్నం జరగాలి. , ఏ లక్ష్యం కోసం తహతహలాడుతున్నారో అర్థం చేసుకోవాలి. ప్రఖ్యాత రష్యా నాయకుడు లెనిన్ చెప్పినట్లు 'పాలకుల వ్యూహాలు అనే విషయం ఇకనైనా మన ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజలను రకరకాల కార్యక్రమాలు ద్వారా మభ్యపెడుతున్న ప్రభుత్వాలకు తగిన రీతి లో ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలి. నేటి పాలకులకు, ప్రభుత్వాలకు తగిన రీతిలో ప్రజలు గుణపాఠం నేర్పడమే మన గురుతర బాధ్యత అని ప్రజలు, జెన్ జెడ్ యువ త గ్రహించాలి.

## రాజకీయాలకతీతంగా క్రీడాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి :మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





కర్నూలు, జనవరి 05 (శ్రీచక్ర): నగరంలో క్రీడల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక అవుట్ డోర్ స్టేడియం నందు కర్నూల్ ఉమ్మడి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తాము మొదటి నుంచి క్రీడల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ నందు ఇండోర్ స్టేడియం, ఏపీ ఎస్పీ బెటాలియన్ నందు మరో స్టేడియంని సొంత నిధులతో, అవుట్డోర్ స్టేడియం నందు మరో ఇండోర్ స్టేడియం ను ప్రభుత్వ విధులతో నిర్మించినట్టు ఆయన తెలిపారు. అలాగే పంచలింగాల గ్రామంలో మరో స్టేడియంని నిర్మించేందుకు తలపెట్టినప్పుడు ఎంతోమంది రాజకీయంగా అడ్డుకున్నారని ఆయన తెలిపారు. అయినప్పటికీ రాజకీయ అడ్డంకులు అన్నింటిని అధిగమించి అక్కడ కూడా స్టేడియంను ఏర్పాటు చేసినట్టు టీజీ వెంకటేష్ తెలిపారు. ప్రస్తుతం జోహారాపురం ప్రాంతంలో ఉన్న పాత డంప్ యార్డ్ నందు ఫుట్బాల్ స్టేడియం, క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు ఎంతగానో ప్రయత్నిస్తున్నామని దానికి కూడా ఎంతోమంది అడ్డు తగిలారని టీజీ వెంకటేశ్ వివరించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడలలో కర్నూలు జిల్లా అగ్రభాగంలో ఉందని దీనిని ప్రతి ఒక్కరు కాపాడుకుంటూ క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ భూపతిరావు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భార్గవ, దాశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రమణీయం రథోత్సవం ఎమ్మిగనూర్ శ్రీ నిలకంఠేశ్వరుని వైభోగం,





ఎమ్మిగనూరు,జనవరి, 5(శ్రీచక్ర): ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ నీలకంటేశ్వర స్వామిరథోత్సవంఊరేగింపులోభాగంగా భక్తులు ఆంధ్ర,కర్ణాటక,తెలంగాణ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండే కాక జిల్లాల నుండి కూడాభారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఎమ్మిగనూరు పట్టణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. భారీ భక్తజన సందోహం మధ్య ఇసుక వేస్తే కూడా రాలనంతగా ఉన్న జన సందోహంమధ్య శ్రీనీలకంటేశ్వర స్వామి రథోత్సవాన్ని ఊరేగించారు. నీలకంటేశ్వర స్వామిరథోత్సవం లో భాగంగా భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి. ఎస్. పి భార్గవి ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అదేవిధంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లలో పూర్తిగా నిమగ్నమై డ్రోన్ కెమెరాల ద్వారా రథోత్సవాన్ని ఊరేగింపు సమయం లో ఎవరికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎవరైనా అల్లర్లకు పాల్పడకుండా డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను ముమ్మరం చేశారు. నీలకంటేశ్వర స్వామి రథోత్సవాన్ని ఊరేగింపు సమయంలో డ్రోన్ల ద్వారా పూల వర్షం కురిపించారు. నీలకంటేశ్వర స్వామి రథోత్సవానికి డ్రోన్ ద్వారా పూల వర్షం కురిపించే సమయంలో లక్షలాదిమంది భక్తులు ఆనందోత్సవాల మధ్య రథోత్సవాన్ని ఊరేగించారు. శ్రీ నీలకంటేశ్వర స్వామి రథోత్సవాన్ని ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి భక్తిశ్రద్ధలతో మొక్కుబడులను తీర్చుకున్నారు. ఎమ్మెల్యే బీవీ. రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ప్రజలందరూ కలిసి మెలిసి జీవించాలని, అదేవిధంగా పంటలు కూడా పుష్కలంగా పండాలని నీలకంటేశ్వర స్వామి ఆశీస్సులు అన్ని మన కర్నూలు జిల్లా ప్రాంత ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని మనసారా ఆ దేవుని వేడుకున్నాను అని తెలిపారు. శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆశీస్సులతో ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని ప్రజలతో కలిసి మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని నీలకంటేశ్వర స్వామికి ప్రతి ఒక్కరు మన ఎమ్మిగనూరు పట్టణ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి, కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ,మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్.రాఘవేందర్ రెడ్డి, పలువురు టిడిపి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కందనాతిలో బగ్గుమన్న పాత కక్షలు ఇద్దరు హత్య, మరో ఇద్దరి పరిస్థితి విషమం,



ఎమ్మిగనూరు, జనవరి, 5 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు మండల పరిధిలోని కందనాతి గ్రామంలో మరోసారి పాత కక్షలు పాత కక్షలు బగ్గుమనడంతో రక్తపాతానికి దారితీసాయి. సంవత్సరం పాటు అంతర్గత విభేదాలతో మరిగిపోతున్న విరోధాలే ఒక్కసారిగా బుస కొట్టడంతో ఇద్దరినీ ఒకేసారి చంపడంతో గ్రామంలోని తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ దారుణ ఘటనలో బోయ పరమేష్, బోయ వెంకటేష్ ఈ హత్యకు గురి కావడంతో గ్రామంలోని విషాదఛాయలు నెలకొనడంతో పాటు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలోని గత కొంతకాలంగా రెండు వర్గాల మధ్య పచ్చి గడ్డి వేస్తే బగ్గుమన్నట్టుగా గత కొంతకాలంగా రెండు వర్గాల మధ్య పాత కక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో అవే ఈ హత్యలకు కారణమై ఉండవచ్చునని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. హత్యలు జరిగిన వెంటనే గ్రామంలోని ఎలాంటి ఉద్రిక్తతలు జరగకుండా వెంటనే గ్రామంలోని పోలీస్ పికెటింగ్ పటిష్ట భద్రత ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ ఘటనలో హతుడైన బోయ పరమేష్ గత ఏడాది ఫిబ్రవరి 24న జరిగిన హత్య కేసులో ముద్దాయిగా ఉండడం గమనార్హం. అప్పట్లో నమోదైన హత్య కేసు నుంచి మొదలైన శత్రుత్వమే ఈరోజు ప్రాణాంతకంగా మారినట్లు పోలీసులు భావిస్తున్నారు. అప్పటి ఘటనకు సంబంధించిన పాత కక్షలు పూర్తిగా చల్లారకపోవడంతోనే తాజాగా మరోసారి ఈ హత్యలు జరిగినట్లు స్థానికులు భావిస్తున్నారు. ఈ హత్య కేసుకు సంబంధించిన ముద్దాయిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి కీలక సమాచారాన్ని రాబడుతున్నట్లు సమాచారం. హత్యల వెనుక ఉన్న పూర్తి కుట్ర, ఇతరుల పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు సమాచారం. కందనాతి గ్రామంలో గతంలోనూ చిన్నచిన్న ఘర్షణలు చోటు చేసుకున్నప్పటికీ గాను, ఇంత స్థాయిలో ఇద్దరినీ హతమార్చడంతోని గ్రామంలోని ప్రజలు, మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలోని పాత కక్షలు ఎప్పుడు పేలుతాయో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు పరిస్థితిని అదుపులో ఉంచుతూ, గ్రామంలోని శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పటిష్టమైన పోలీస్ పికెటింగ్ భద్రత ఏర్పాట్లను ముమ్మ రం చేశారు. పాత కక్షలే ప్రమాదకర పరిణామానికి దారి తీశాయని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.



## లీగల్ ఎయిడ్ ప్యానల్ లాయర్స్ విధులను సమీక్షించిన న్యాయమూర్తి





కర్నూలు లీగల్, జనవరి 5( శ్రీ చక్ర):కర్నూలు జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో లీగల్ ఎయిడ్ ప్యానల్ లాయర్స్ విధులపై మొదటి అదనపు జిల్లా జడ్జి పి.కమలాదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి, సీనియర్ న్యాయవాది మురళీ మనోహర్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి అదనపు జిల్లా జడ్జి పి.కమలాదేవి మాట్లాడుతూ ప్యానల్ లాయర్స్ విధులు, చట్టపరమైన సలహాలు, కేసుల వివరాలు, పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు. అలాగే కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్వరిత గతిన పరిష్కరించాలో దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సులోచన, ప్యానల్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

## అన్నదాతల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### కృష్ణాపురంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



వరదయ్యపాలెం జనవరి 5(శ్రీ చక్ర) కాలంజేరిలో మినీ గోకులం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మన డబ్బులు - మన లెక్కలు అవగాహన ర్యాలీ లో ఎమ్మెల్యేనూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిమూలంఅన్నదాతల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. సోమవారం నాగలాపురం మండలం కృష్ణాపురంలో అన్నదాతలకు ప్రభుత్వం అందించే నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రీ సర్వే ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో భూములను సర్వే చేసి రైతులకు శాశ్వత పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తుందన్నారు. అలాగే సబ్సిడీ విత్తనాలు, గిట్టుబాటు ధరలకు రైతుల నాయకులు నుండి పంట కొనుగోలు, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలతో రైతులను ఆదుకుంటుందన్నార ు. అనంతరం రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు. మినీ గోకులం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలంఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన మినీ గోకులం షెడ్డు ను ఎమ్మెల్యే ఆదిమూలం సోమ కాలంజేరి లో ప్రారంభించారు. పాడి రైతులను అన్నీ విధాలుగా ఆదుకోవాలన్న తపనతో ప్రభుత్వం మినీ గోకులం, పశువుల నీటి తొట్టె నిర్మాణ పనులను చేపడుతుందన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మన డబ్బులు - మన లెక్కలు అవగాహన ర్యాలీ లో ఎమ్మెల్యే పాల్గొని మహిళ సంఘం సభ్యులకు అవగాహన కల్పించారు. తదుపరి విద్యుత్ శాఖ కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు. చివరగా పిచ్చాటూరు మండలం రామగిరి లో టిడిపి నాయకురాలు రాజేశ్వరి తండ్రి పార్తీబన్ భౌతిక కాయానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను కలిసిన నూతన ఎస్‌ఈ



కర్నూలు, జనవరి 5 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థకు ఇటివలే నూతన సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా నియమితులైన జె.రమణ మూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ పి.విశ్వనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు

# పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలి నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

కర్నూలు, జనవరి 5 (శ్రీచక్ర): నగరంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సంబంధిత సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన బళ్ళారి చౌరస్తా పరిసర ప్రాంతాల్లో పలు కాలనీల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతిరోజు మధ్యాహ్నం తరువాత పూడికతీత పనులు పూర్తిగా జరిగేలా చూడాలని, వారానికి కనీసం ఒక్కసారి ప్రతి వీధిలో పూడికలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులపై లేదా డ్రైనేజీ కాలువల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి హెచ్చరించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లు అనిల్, దామోదర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళాలందించండి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, జనవరి 05 (శ్రీచక్ర): 2026 దేశ రక్షణలో తమ ప్రాణాలను అంకితం చేసిన సైనిక కుటుంబాలు, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి అధికారులు విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిలుపునిచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి, ఇద్దరు డివిజనల్ పంచాయతీ అధికారులు, 25 మంది డిప్యూటీ ఎంపీడీవోలు రూ. 60 వేలు సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధి కోసం విరాళం అందించారు.. ఇందుకు సంబంధించిన చెక్ ను సోమవారం సునయన ఆడిటోరియంలో జిల్లా పంచాయతీ అధికారి జి. భాస్కర్ జిల్లా కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సరిహద్దులను కాపాడుతూ నిరంతరం సేవలందిస్తున్న సాయుధ దళాల సిబ్బంది, వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలు, మాజీ సైనికుల సంక్షేమానికి ఫ్లాగ్ డే నిధి అందించడం మన బాధ్యతగా భావించాలని, అన్ని శాఖల అధికారులు విరాళాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల తక్షణ పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ ల ఏర్పాటు:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి




కర్నూలు, జనవరి 05 (శ్రీచక్ర): ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సమస్యల తక్షణ పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం పీజీ ఆర్ ఎస్ లో భాగంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ కు సంబంధించిన తొమ్మిది కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యల ఫిర్యాదులు స్వీకరిస్తున్న తీరు, రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పీజీఆర్ ఎస్ లో భాగంగా రెవెన్యూ క్లినిక్ కు సంబంధించి రిసెప్షన్, రిజిస్ట్రేషన్, ఆర్ఓఆర్ అప్పీళ్లు, ల్యాండ్ ఎన్క్రోచ్మెంట్స్, ఇనాం ల్యాండ్స్,ఇళ్ళ స్థలాలు, సర్వే, రీసర్వే సమస్యలు ఎండోమెంట్, వక్ఫ్ బోర్డ్ ల్యాండ్ సమస్యలు, 22ఏ, చుక్కల భూముల వెరిఫికేషన్కు డివిజన్ వారీగా టీంలతో 9 కౌంటర్లు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల పర్యవేక్షణలో కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఇతర సిబ్బందిని నియమించి రెవెన్యూ క్లినిక్ కు వచ్చే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని పరిశీలించి, నిబంధనల ప్రకారం నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, జనవరి 5 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని 1) ఇన్ ఫ్రా ప్రాజెక్టుల పేరుతో భూములు ఇప్పిస్తానని మరియు రెవిన్యూ శాఖలో 6 మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి సల్కాపురం ప్రవీణ్ కుశల్ రూ. 52 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, గీతా నగర్ కు చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు. 2) బాగా పండిన 8 క్వింటాల కంది పంటను రాత్రి వేళల్లో వచ్చి గుర్తు తెలియని వ్యక్తులు కోసుకొని వెళ్ళారని చర్యలు తీసుకోవాలని కర్నూలు, పసుపుల గ్రామ పంచాయితికి చెందిన రమణ ఫిర్యాదు చేశారు. 3) స్థలం రిజిస్ట్రేషన్ దగ్గర చీటింగ్ చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని కర్నూలు మండలం, ఉల్చాల గ్రామానికి చెందిన చిన్న నాగరాజు ఫిర్యాదు చేశారు. 4) హ్యాబ్ ఆన్ లైన్ లో ప్రమోషన్ వీడియోలు చూడడం ద్వారా వారానికి, నెలకు తిరిగి డబ్బు?లు ఇస్తామని చెప్పి నమ్మించి రూ. రూ. 3 లక్షలు పెట్టుబడి పెట్టించి మోసాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు , క్రిష్ణనగర్ కు చెందిన ప్రభుదాస్ ఫిర్యాదు చేశారు. 5) సతీష్ రెడ్డి అనే వ్యక్తి గణేష్ నగర్ లోని రామచంద్రమిషన్ కు ధ్యానం నిమిత్తం వస్తూ పరిచయం చేసుకుని క్రెడిట్ కార్డు పరిమిషన్ తో , యాప్ సెటప్ యాక్సిస్ సెట్టింగ్ లో క్రిడెట్ కార్డు తో రూ. 8 లక్షలు , పర్సనల్ లోన్ క్రింద రూ. 2 లక్షలు తీసుకుని నమ్మించి మోసం చేసి తిరిగి చెల్లించకుండా కర్నూలు వదిలి వెళ్ళాడని కర్నూలు, గణేష్ నగర్ కు చెందిన వినీత్ కుమార్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు విజయలక్ష్మి, కంబగిరి రాముడు లు పాల్గొన్నారు.

# పీజీ ఆర్ ఎస్ అర్జీలను నాణ్యతతో, గడువులోపు పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి





కర్నూలు, జనవరి 05 (శ్రీచక్ర): పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ ? పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని సూచించారు. రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో అర్జీలను నాణ్యంగా పరిష్కరించేందుకు చేపడుతున్న ఆడిట్ ప్రక్రియ పెండింగ్ ఉన్న శాఖలు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎట్ టు వ్యూ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను చూడాలని, అర్జీదారులతో మాట్లాడి, సమస్యను నాణ్యత తో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వీధి దీపాల మరమ్మతులను ఆలస్యం చేయొద్దు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, జనవరి 05 (శ్రీచక్ర): నగరంలోని ప్రతి వీధి విద్యుత్ కాంతులతో వెలగాలని, వీధి దీపాలు చెడిపోయిన వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా మరమ్మతులు చేపట్టి కొత్త దీపాలు అమర్చే విధంగా చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఇంజనీరింగ్ విభాగంలోని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీధి విద్యుత్ దీపాల కోసం ఇప్పటికే రూ.60 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో త్వరితగతిన కొత్త దీపాలు తెప్పించి, మరమ్మతులకు గురైన వీధి దీపాల స్థానంలో వెంటనే కొత్తవి అమర్చాలని సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజల నుంచి 23 ఫిర్యాదులను స్వీకరించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, కార్యదర్శి నాగరాజు, ఎస్.ఈ జె.రమణ మూర్తి, ఎం.ఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఆర్.ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. వచ్చిన విన్నపాల్లో కొన్ని బుధవారపేట స్మశాన వాటిక వద్ద ముళ్లకంపలను తొలగించాలని, శునకాల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ ఇంచార్జ్ పి.సురేష్, ప్రదీప్ తదితరులు కోరారు. 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో తమ ఇళ్ల ఎదుట స్థలం అపరిశుభ్రంగా ఉందని, వెంటనే శుభ్రం చేయాలని సి.హెచ్.బాలచంద్ర విన్నవించారు.శకుంతల కళామందిర్ వద్ద వీధి విద్యుత్ దీపాలు వెలగడం లేదని స్థానికులు రవి కుమార్, బాష తదితరులు ఫిర్యాదు చేశారు.

# ఆంధ్ర సరస్వత పరిషత్ అవార్డు సత్కారం

కర్నూలు, జనవరి 05 (శ్రీచక్ర): తెలుగు భాష, సాహిత్య పరిరక్షణకు చేసిన సేవలకు గుర్తింపుగా కర్నూలు నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడుకు ఆంధ్ర సరస్వత పరిషత్ అవార్డు లభించింది. ఆంధ్ర సరస్వత పరిషత్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలు?2026లో భాగంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి మేనేజర్‌కు అవార్డును ప్రదానం చేశారు. తెలుగు భాష అభివృద్ధి, సాంస్కృతిక విలువల పరిరక్షణ, సాహిత్య ప్రోత్సాహానికి నిరంతరం కృషి చేసినందుకుగాను ఈ అవార్డును అందజేశామని ఆంధ్ర సరస్వత పరిషత్ ప్రతినిధులు, నిర్వాహకులు గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాషపై ఉన్న మక్కువతో నగరపాలక సంస్థ కార్యాలయంలో సంతకాలు, తపాలా నివేదికలు, అధికారిక లేఖలు తదితరాలను మేనేజర్ యన్.చిన్నరాముడు పూర్తిగా తెలుగులోనే రూపొందిస్తారని తెలిపారు. ఇది ఉద్యోగుల్లోనూ, ప్రజల్లోనూ మాతృభాష పట్ల అవగాహనను పెంపొందిస్తోందని పేర్కొన్నారు. దీంతో ఆయనకు సహచర ఉద్యోగులు అభినందనలు తెలిపారు.




# వన్ స్టాప్ సెంటర్ సేవలను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలి

## వన్ స్టాప్ సెంటర్ సఖి కేంద్రం వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి




కర్నూలు, జనవరి 05 (శ్రీచక్ర): మిషన్ శక్తి పథకం కింద వన్ స్టాప్ సెంటర్ సేవలను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం ఆవరణంలో మిషన్ శక్తి పథకం కింద జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన్ స్టాప్ సెంటర్ (సఖి కేంద్రం) కు సంబంధించిన వాహనాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న హింస, వేధింపులు, కుటుంబ సమస్యలు ఎదుర్కొంటున్న బాధితులకు తక్షణ సహాయం, రక్షణ, అవసరమైన సేవలు అందించడంలో ఈ వాహనం కీలక పాత్ర పోషించాలన్నారు. మహిళా భద్రత, బాలల హక్కులు, గృహ హింస నివారణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ వాహనాన్ని వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. బాధితులకు న్యాయం, భద్రత,గౌరవం కల్పించడమే వన్ స్టాప్ సెంటర్ ప్రధానలక్ష్యమనికలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి పి. విజయ, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ శ్రీమతిపి.మేరీస్వర్ణలత,సంబంధితఅధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యవేడు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి











వరదయ్యాపాలెం జనవరి 5(శ్రీ చక్ర) కలెక్టర్, ఎస్పీ, సీఎండీ లకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలుసత్యవేడు నియోజకవర్గంలోని పలు సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను కోరారు.సోమవారం తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని ఈ మేరకు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఇందులో ప్రధానంగా రోడ్లు, వంతెనలు, పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ ఉన్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం జిల్లా కలెక్టర్ కు శాలువ కప్పి పుష్ప గుచ్చం అందించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్ లను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువ కప్పి పుష్ప గుచ్చం అందించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.


# చేనేతలకు అండగా ప్రభుత్వం

## సత్యవేడు ఎమ్మెల్యే అదిమూలం భరోసా.



తిరపతి,జనవరి 05(శ్రీచక్ర):ఉమ్మడి చిత్తూరు జిల్లా చేనేత కార్మిక యూనియన్ నాయకులను సత్యవేడు ఎమ్మెల్యే అదిమూలం కలిశారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో చేనేత కార్మిక యూనియన్ నాయకులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పండుగల వేళ చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి కార్మికులను ఆదుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేనేత రంగానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చేనేతల అభ్యుదయానికి నిరంతరం సేవలు అందిస్తున్న గుత్తి త్యాగరాజు, ఆకుల వాసు, షణ్ముగవర్మ, కుప్పయ్య, బాలాజీ తదితర నాయకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత చిత్తూరు,తిరుపతి,అన్నమయ్య జిల్లాల చేనేత నాయకులు పాల్గొన్నారు


# లక్ష్మక్క కండ్రిగ లో భూ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ





కోట : జనవరి 5 (శ్రీ చక్ర):కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయతీ పరిధిలో ఉన్న లక్ష్మక్క కండ్రిగ లో అర్హులైన రైతులకు డిప్యూటీ తాహాసిల్దార్ వి. మల్లికార్జునరావు చేతులమీదుగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం స్థానిక సీనియర్ టిడిపి నాయకులు పురిణి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు భూ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం అర్హులైన రైతులకు డిప్యూటీ తాహాసిల్దార్ మల్లికార్జున్ రావు,వి ఆర్ ఓ ఏడుకొండలు,టిడిపి సీనియర్ నాయకులు పురిణి. శ్రీనివాసులు, ఆర్ ఐ ప్రసాద్ లు చేతుల మీదగా భూ పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది అంకయ్య,లక్ష్మక్క రైతులు పాల్గొన్నారు.

# ఎన్ బి కే ఆర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోట :జనవరి 5 (శ్రీ చక్ర): కోట మండలంలోని ఎన్ బి కే ఆర్ జూనియర్ కళాశాలలో 1973 సంవత్సరం నుండి 1997 సంవత్సరం వరకు శ్రీ భీమేశ్వర ప్రాచ్య (ఓరియంటల్ డిగ్రీ)కళాశాలలో చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని కళాశాల పూర్వ విద్యార్థి బాలకృష్ణ, రమణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులకు విద్య నేర్పిన గురువులు సాంబమూర్తి నాయుడు,శంకర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఆత్మీయ సమావేశానికి 60 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. మొట్టమొదటగా ఆయా గురువులను పూర్వ విద్యార్థులు పూలమాలలు,శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించి పాదాభివందనాలు చేశారు. ఈ సమావేశంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఆ రోజుల్లో గురువులు సక్రమమైన విద్యను అందించడంతో ప్రస్తుతం వివిధ రకాల ఉద్యోగాల్లో ఉన్నతమైన శ్రేణిలో ఉన్నామని తెలిపారు. అంతేకాకుండా కళాశాల పూర్వ విద్యార్థులు వారి పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఒకరు నొకరు ఆలింగణం చేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. గత ఎన్నో సంవత్సరాలు దూరమై ప్రస్తుతం ఒక్కసారిగా కలుసుకోవడంతో ఒకరి పట్ల ఒకరు నవ్వుకుంటూ పాత రోజులను గుర్తు చేసుకుంటూ చుట్టూ పరిసర ప్రాంతం అంతా తిరిగి ఉత్సాహంగా,ఆనందంగా గడిపారు. అంతేకాకుండా పలు సన్నివేశాలను ప్రత్యక్షంగా చూసి గత స్మృతులను,జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఐక్యంగా కలిసి గ్రూపు ఫొటో దిగారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ ఏర్పాటు చేసుకున్న భోజనం ను స్వీకరించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కళాశాల పూర్వ విద్యార్థి బాలకృష్ణ, కార్యక్రమ నిర్వాహకులు రమణయ్య,పూర్వ విద్యార్థి, యుటిఎఫ్ యూనియన్ సీనియర్ నాయకులు దట్టం. గోపాల్, రామకృష్ణ,గురునాథం,శేఖర్, మునెయ్య,వెంకటేశ్వర్లు,తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





# విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సమావేశంలో కమిటీ



కోట : జనవరి 5 (శ్రీ చక్ర):కమిటీ బాధ్యతల ప్రకటన ప్రఖండ సమావేశాన్ని విశ్వనాథ వాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళి రెడ్డి ,రమణయ్య,మురళి నాయుడు,దేవేందర్ రెడ్డి,రామయ్య లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మురళి రెడ్డి మాట్లాడుతూ ప్రఖండ అధ్యక్షుడిగా నాసిన శ్రీనివాస్ ను ప్రకటించారు. అలాగే ప్రఖండ కార్యదర్శిగా సుబ్బారావు,అలాగే సేవాప్రముఖ బాలాజీ ,దయాకర్, సత్యనారాయణ ,కృష్ణ,కోటేశ్వరరావు ,శరవణ,ప్రకాష్ణ, సుబ్బారెడ్డి,కిష్టయ్య,వేణు,సూరజ్ సర్కార్, ప్రసాద్, చిట్టిబాబు,సానాటి సుధీర్ లను ప్రకటించడం జరిగింది. ఈ కమిటీ సభ్యులందరూ 20 మంది కలిసి విశ్వహిందూ పరిషత్ కమిటీని ముందుకు తీసుకెళ్లాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా దేశానికి ధర్మానికి కట్టుబడి ఉండాలని మురళి రెడ్డి దిశా నిర్దేశం చేశారు. అంతేకాకుండా బాధ్యతల గురించి కూడా ఆయన వివరించడం జరిగింది. పై కార్యక్రమాన్ని నిర్వహించిన కిషోర్ కిషోర్ లకు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. అలాగే పై కార్యక్రమంలో విశ్వనాథ వాసు మాట్లాడుతూ బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరూ దేశానికి ధర్మానికి కట్టుబడి ఉండాలని తమ బాధ్యతలను మనస్ఫూర్తిగా నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలందరూ తమకు తెలిసిన కార్యకర్తలను పరిషత్తులో ఆహ్వానించాలని అలాగే గ్రామ గ్రామాన ప్రతి పల్లెలో విశ్వహిందూ పరిషత్ కమిటీ ఏర్పడాలని అందుకు సభ్యులందరూ పూర్తిగ సహకరించి కమిటీలు వేయవలసిందిగా కోరారు.

# పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటు


**శ్రీశైలం,దొనకొండ,కురిచేడు ను మార్కాపురం జిల్లాలో కలపాలని ప్రభుత్వ పెద్దలను కలుస్తా!**

**బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి.రామచంద్రారెడ్డి.**




మార్కాపురం జనవరి 5 (శ్రీ చక్ర )మార్కాపురం వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్ష మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రినా రాచంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్న ప్రజల ఆకాంక్షను గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని డా. ఏలూరి గుర్తుచేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు విద్య,ఉపాధి అవకాశాల కోసంతీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నా రని పేర్కొన్నారు .మార్కాపురం జిల్లాఏర్పాటుతోపెద్దఎత్తునపరిశ్రమలు ,పెట్టుబడులు రానున్నాయని,కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పడి యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పారిశ్రామిక అవకాశాలు అధికంగాఉన్నదొనకొండ,కురిచేడు,దేశంలోనే ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీశైలం ను మార్కాపురం జిల్లాలో కలపాలని కోరుతూ త్వరలోనే ప్రభుత్వ పెద్దలను కలుస్తానని తెలిపారు. నూతన జిల్లా ఏర్పాటు తో పశ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధికి మైలురాయిగానిలుస్తుం దన్నారు..వెలిగొండ ప్రాజెక్టును కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగాచేస్తామ నిభరోసాఇచ్చారు. 2047వికసిత భారత్ లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగామార్కాపురం జిల్లాఏర్పాటుఅయిందని ,ఇందులోభాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు అని డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి తెలిపారు. ఈవిలేకరు లసమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాలఅశోక్రెడ్డి,చిన్నయ్య,సతీష్,డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# కార్యదర్శులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి వినతి పత్రాలు అందజేశారు



మార్కాపురం జనవరి 5. (శ్రీ చక్ర )మార్కాపురం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన ఏః -ఖీంఓ-ఉ చట్టాన్ని అమలు పరచకుండా పాత చట్టాన్ని కొనసాగించాలని మార్కాపురం మండలంలోని రాయవరం, నాయుడుపల్లి, పెద్ద యాచవరం, దరిమడుగు, ఈడుమూరు, శివరాంపురం మరియు కొండేపల్లి గ్రామపంచాయతీ అధికారులకు కార్యదర్శులకు ఈ వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిలా రెడ్డి గారి ఆదేశాల మేరకు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు షేక్ సైదా గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. జరిగినదిగ్రామీణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కోసం, ఉపాధి కల్పించడం కోసం 2005లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ నాయకత్వంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలో మహాత్మా గాంధీ పేరుతో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నేటి మోడీ ప్రభుత్వం నీరుగార్చే విధంగా ,క్రమంగా రద్దు చేయాలని దురుద్దేశంతో మహాత్మా గాంధీ పేరును సైతం ఆ పథకానికి తొలగించి కొత్త చట్టం తీసుకు వచ్చినందుకు నిరసనగా అనేక గ్రామల్లో పంచాయతీ ప్రజలకు మరియుపంచాయతీకార్యదర్శులకు ఈక్రిందిఅభ్యంతరాలుతెలియజేస్తున్నామువి న్నపాన్నితెలపడంజరిగినది. 1.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు జాతిపిత మహాత్మా గాంధీని అవమానించడమే. 2.కొత్త చట్టంలో పనిని కూలీలకు హక్కుగా కాకుండా కానుకగా మార్చడం, ప్రభుత్వం ముందుగా నిర్ణయించిన పనులకే పరిమితమవడం వల్ల కూలీలు పనిని హక్కుగా పొందడం బలహీనపడుతుంది. 3.పాత చట్టం ప్రకారం 90% నిధులు కేంద్రమే బరాయిస్తూ ఉండగా కొత్త చట్టంలో 60 శాతం నిధులు మాత్రమే ఇచ్చి మిగిలిన 40%రాష్ట్రాలుసమకూర్చుకోవాలంటే రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపడమే ఆర్థికంగా బలహీనంగా ఉన్న రాష్ట్రాలకు ఇది శాపంగా మారింది. ఇది ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధంగా ఉంది. 4.వ్యవసాయ సాగు సమయంలో 60 రోజులు పథకం నిలిపేసే అధికారం రాష్ట్రాలకు ఇవ్వడం వల్ల కూలీలు బేరమాడే శక్తి తగ్గి తక్కువ వేతనాలకి వ్యవసాయ పనులకు వెళ్ళవలసి వస్తుంది. 5.రాష్ట్రాల పరిమితులను కేంద్రమే నిర్ణయించడం వల్ల ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులు తగ్గించే అవకాశం ఉంది. ఇటువంటి కొత్త మార్పులు పేదల జీవనోపాధిని దెబ్బతీస్తాయి. కనుక మాకు ఉన్న తీవ్రమైన అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని పాత చట్టాన్ని అమలులో ఉంచాలని మా విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అభ్యర్థిస్తూ, మార్కాపురం మండలంలోని గ్రామ పంచాయితీ కార్యదర్శులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది.

# కోట మండలం తాత్కాలిక ఎంపీపీగా వేమారెడ్డి.సౌజన్య రెడ్డి నియామకం



కోట : జనవరి 5 (శ్రీ చక్ర):కోట మండల తాత్కాలిక ఎంపీపీగా గూడలి బిట్టు 1ఎంపీటీసీగా బాధ్యతలు నిర్వహిస్తున్న వేమారెడ్డి సౌజన్య రెడ్డి ని తాత్కాలిక ఎంపీ పీగా నియమిస్తూ నెల్లూరు జిల్లా కలెక్టర్ సుభాన్ను శుక్ల ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. కోట మండలం ఊనుగుంట పాలెం కు చెందిన దాసరి. అంజమ్మ ఎంపీపీగా బాధ్యతలు నిర్వహిస్తూ డిసెంబర్ నెల 16వ ఆకస్మికంగా మరణించారు. ఈ క్రమంలో తాత్కాలిక ఎంపీపీగా వేమారెడ్డి సౌజన్య రెడ్డి పని చేయనున్నారు.

# నేడు కోటమ్మ గుడి వద్ద సంక్రాతి ముగ్గులు పోటీలు



కోట : జనవరి 5 (శ్రీ చక్ర):అన్ బిన్ సువడుగల్ సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారంకోటలోని కోటమ్మ గుడి దగ్గర ఉన్న కోటమ్మ గిరిజన కాలనీ నందు మధ్యాహ్నం2 గంటలకు సంక్రాంతి ముగ్గులుపోటీలు నిర్వహించబడుతుందని అన్ బిన్ సువడగల్ డైరెక్టర్ భూపతి సాయి తెలిపారు .ఈఅవకాశాన్ని స్థానిక మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మార్కాపురం జిల్లాలో తొలి అర్జీని కలెక్టర్ కు అందజేసిన బీజేపీ నేత డాక్టర్ ఏలూరి.





పెద్దదోర్నాల పేరును.. పెద్ద తోరణాలగా మార్చాలని వినతి. మార్కాపురం జనవరి 5 ( శ్రీ చక్ర)మార్కాపురం. జిల్లా:నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లా కేంద్రంలో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక× కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ పి. రాజబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కలెక్టర్‌కు తొలి అర్జీని అందజేశారు? అనంతరం ఆయన మాట్లాడుతూ.. శివపార్వతుల నిలయమైన పవిత్ర మహాక్షేత్రం శ్రీశైలం దర్శనానికి దేశనలుమూలల నుంచి వచ్చే భక్తులు పెద్దదోర్నాల మార్గం గుండా ప్రయాణిస్తూ దోర్నాల వద్ద తోరణాలు కట్టి శ్రీశైలం చేరుకుంటారని పేర్కొన్నారు.. ఈ నేపథ్యంలో “పెద్దదోర్నాల” అనే పేరును భక్తుల కోరికమేరకు ×“పెద్దతోరణాల”×గా మార్పు చేయాలని వినతిపత్రంలో కోరినట్టు వెల్లడించారు.. గతంలోనే ఈ పేరు ఉందన్న ఏలూరి.. కాలక్రమేణా అది ధోర్నాలగా మారిపోయిందని తెలిపారు.. భక్తి పరంపర, సాంస్కృతిక సంప్రదాయాలకు విలువనిచ్చి దోర్నాల పేరును మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.. కాగా వినతిని స్వీకరించిన కలెక్టర్ పి. రాజబాబు స్పందిస్తూ, ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ సత్వర పరిష్కారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సతీష్, బత్తుల పాలంకయ్య, డాక్టర్ కిరణ్ కుమార్ మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారాల్లో నిర్లక్ష్యం వద్దు తహశీల్దార్ రాము

,పుంగనూరు:- పుంగనూరు మండలంలోని గ్రామాలలో పట్టణంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తహశీల్దార్ రాము అధికారులకు సూచించారు. సోమవారం పుంగనూరులోని తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్లు, వీఆర్వో వీఆర్ఏలతో ఆయన విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు ప్రజల నుంచి వచ్చిన భూ వివాదాలు, పట్టాదారు పాసు పుస్తకాలు, రికార్డుల సవరణలు, సర్వేకు సంబంధించిన అర్జీలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కారం చూపాలని అధికారులకు తాసిల్దార్ రాము ఆదేశించారు. రెవెన్యూ వ్యవహారాల్లో నిర్లక్ష్యం వద్దని ఆయన తెలియజేశారు, బాధ్యతతో పనిచేయాలని సూచించారు. సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో పని భూ సర్వే కార్యక్రమాలు, రెవెన్యూ సదస్సుల నిర్వహణపై తగు మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రజల విశ్వాసం పెరిగేలా పారదర్శకతతో విధులు నిర్వహించి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మార్వో రాము తెలిపారు.



## అక్రమ ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయించండి గ్రీవెన్స్ లో ఆర్డీవో దేవరకొండ అఖిల కు పిర్యాదు



రామచంద్రపురం, జనవరి 5( శ్రీచక్ర)కే. గంగవరం మండల పరిధిలో గోదావరి పరివాహక ప్రాంతంలో అనధికారిక ఇసుక అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయాలని గ్రీవెన్స్ లో రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిలకు కే గంగవరం మండలం కోట గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నందు జరిగిన మీకోసం కార్యక్రమంలో 6 అర్జీలు స్వీకరించినట్లు గా ఆర్డీవో కార్యాలయం పేర్కొంది.ఇసుక అక్రమ త్రవ్వకాలు నిలుపుదల చేయాలని ఒకటి,50 గేదెలతో పాడి పరిశ్రమ పెట్టటం వలన పక్కన ఉన్న ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది అని దానిని తొలగించాలని దంగేరు గ్రామం, కె.గంగవరం మండలం నుంచి మరోకటి .భవన నిర్మాణం ఆక్రమణపై చర్య తీసుకోవాలని రామచంద్రపురం పట్టణం నుండి ఒకటి ,ప్రభుత్వ కార్యాలయం పై ఫ్లెక్సిలను తొలగించాసిందిగా వెల్ల గ్రామం నుంచి మరోకటి,.నిషేధిత జాబితా నుండి ప్రభుత్వ భూముల తొలగించుటపై చర్య తీసుకొవాలని ఒకటి ఇంటి స్థలం ఇప్పించవలసిందిగా రామచంద్రపురం పట్టణం ఇంకోటి మొత్తం వెరసి ఆరు దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

## రూపాయిలో పావలా ఆంధ్రకే

విజయవాడ, జనవరి 5, ఏపీ ప్రభుత్వం పనితీరు ప్రస్తావన జాతీయస్థాయిలో మరోసారి చర్చకు వచ్చింది. పెట్టుబడులను ఆకర్షించడంలో ముందు వరుసలో నిలిచిన ఏపీ జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ప్రపంచంలోనే ప్రముఖ మేగజైన్ ఫోర్బ్స్ తన బిజినెస్ ఎడిషన్ లో దీనిని ప్రచురించింది. 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏపీ పెట్టుబడులను ఆకర్షించింది. 2025 ఏప్రిల్ ? డిసెంబర్ వరకు భారతదేశ వ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో పావలా శాతం ఏపీనే రాబట్టుకుందంటే ఏ స్థాయిలో వృద్ధి సాధించిందో అర్థం చేసుకోవచ్చు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మ్యాగజైన్ ప్రత్యేక కథనం ప్రచురించడం విశేషం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామిక్ డేటా ఆధారంగా ఈ కథనం ఉంది.వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పెట్టుబడులకు అనువైన ప్రాంతం కాదు. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలు పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైనవిగా భావిస్తారు పారిశ్రామికవేత్తలు. ఆపై పెద్ద రాష్ట్రం గా ఉత్తరప్రదేశ్ ఉంది. కానీ ఏపీ ప్రభుత్వం రాయితీలు కల్పించడం, పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇవ్వడంతో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నిరంతరం పెట్టుబడుల కోసం అన్వేషిస్తున్నారు.. విదేశాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిశారు. దావోస్ ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు హాజరయ్యారు. విశాఖలో ప్రభుత్వమే నేరుగా పెట్టుబడుల సదస్సు నిర్వహించింది. ఇవన్నీ సత్ఫలితాలు ఇవ్వడంతోనే ఏపీ ఈ ఘనత సాధించింది.గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు దేశవ్యాప్తంగా రూ. 26.6 లక్షల కోట్ల పెట్టుబడులకు ప్రతిపాదనలు జరిగాయి. ఇందులో 25.3% వాటాను ఏపీ దక్కించుకుంది. తరువాత స్థానంలో ఒడిస్సా 13.1% పెట్టుబడులను ఆకర్షించగలిగింది. దేశానికి ఆర్థిక రాజధానిగా ఉన్న ముంబై మహారాష్ట్ర 12.8% పెట్టుబడులను దక్కించుకుంది. దేశం మొత్తానికి వచ్చిన పెట్టుబడుల్లో సగానికి పైగా అంటే 51.2% వాటాలను ఈ మూడు రాష్ట్రాలే ఆకర్షించాయి. అందులో 25% వాటా ఏపీకే రావడం గమనార్హం.దీనిపై ఏపీ సీఎం చంద్రబాబుస్పందించారు. పెట్టుబడుల విషయంలో ఏపీ అగ్రస్థానంలో నిలవడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ సైతం హర్షం వ్యక్తం చేశారు. ఆ ఇద్దరు ప్రయత్నాలతోనే ఏపీ ఈ ఘనత సాధించిందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. వైసిపి హయాంలో పరిశ్రమలు రాలేదన్న విమర్శ ఉంది. ఉన్న పరిశ్రమలను వెళ్ళగొట్టారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి తరుణంలో కూటమి చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇచ్చినట్లు కనిపిస్తున్నాయి. మొత్తానికి రాజకీయంగా కూడా కూటమి ప్రభుత్వానికి ఇది గొప్ప అంశంగానే చెప్పవచ్చు.

## కొణతాల... ఎందుకిలా...

విశాఖపట్టణం, జనవరి 5, జనసేన నేత కొణతాల రామకృష్ణ పదవిలో లేనప్పుడు ఉత్తరాంధ్ర సమస్యలపై ఉద్యమించేవారు. నిత్యం జనం నోళ్లలో నానేవారు. కొణతాల దాదాపు దశాబ్దకాలం పైగానే ఎలాంటి పదవి లేకున్నా నిత్యం జనంలో ఉండేవారు. కానీ ఎమ్మెల్యే అయిన తర్వాత పూర్తిగా మౌనాన్ని ఆశ్రయించారు. కొణతాల రామకృష్ణ కు నిజాయితీపరుడని పేరుంది. ఆయన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేదు. పార్టీలు మారారన్న విమర్శలు తప్పించి ఆయనపై ఎలాంటి కళంకం పడలేదు. ఉత్తరాంధ్రలో సీనియర్, సిన్సియర్ నేతగా కొణతాల రామకృష్ణకు పేరుంది. అలాంటి కొణతాల రామకృష్ణ మొన్నటి ఎన్నికల్లో జనసేన నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మాత్రం పెద్దగా ఉత్తరాంధ్ర సమస్యలపై స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఉత్తరాంధ్రలో సీనియర్ నేత కొణతాల రామకృష్ణ దాదాపు నాలుగు దశాబ్దాల నుంచి రాజకీయాల్లో ఉన్నారు. మచ్చలేని నేతగా గుర్తింపు ఉంది. వివాదాలకు దూరంగా ఉంటారు. కేవలం ఉత్తరాంధ్రకే పరిమితమై ఆ ప్రాంత సమస్యలనే ఎక్కువగా పట్టించుకుంటారు. నాలుగు దశాబ్దాల నుంచి రాజకీయాల్లో ఉన్నా ఆయన గెలిచింది మాత్రం మూడు సార్లు మాత్రమే. 1989, 1991 లో కాంగ్రెస్ నుంచి అనకాపల్లి పార్లమెంటుకు పోటీ చేసి విజయం సాధించారు. 2004లో అనకాపల్లి శాసనసభ నియోజకవర్గం నుంచి మరొకసారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. తిరిగి 2024 ఎన్నికల్లో ఆయన మరోసారి అనకాపల్లి నుంచి విజయం సాధించారు. కొణతాల రామకృష్ణ రాజకీయ జీవితంలో గెలుపు కంటే ఓటములే ఎక్కువ.కాంగ్రెస్, వైసీపీలో చేరి బయటకు వచ్చిన కొణతాల రామకృష్ణ జనసేనలో చేరారు. 2023 ఎన్నిలకు ముందు కొణతాల రామకృష్ణ జనసేన పార్టీలో చేరారు. అనకాపల్లి శాసనసభ సీటును సాధించుకున్నారు. మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర నిరాశకు గురయినా తన పని తాను చేసుకుపోతున్నారు. కొణతాల రామకృష్ణ పూర్తిగా తన నియోజకవర్గానికే పరిమితమయ్యారు. వైఎస్ మంత్రివర్గంలో పనిచేసిన కొణతాల రామకృష్ణ తనకు అదృష్టం మరోసారి వరిస్తుందని భావించినా దక్కలేదు.

## కోటిపల్లి – ముక్తేశ్వరం గోదావరిపై రోడ్డు వంతెన నిర్మించాలి:వారధి సాధనసమితి సభ్యులు





రామచంద్రపురం, జనవరి 5 ( శ్రీచక్ర)కోటిపల్లి -ముక్తేశ్వరం గోదావరిపై రహదారి వంతెన నిర్మాణం చేపట్టాలని వారధి సాధన సమితి సభ్యులు కోరారు.ఈమేరకు సోమవారం రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో గల కోటిపల్లి వద్ద గోదావరి గౌతమి పాయపై ముక్తేశ్వరం -కోటిపల్లి రోడ్డు వంతెన నిర్మించాలని సంకల్పంతో బిజెపి శ్రేణులు ఆద్వర్యంలో" వారధి సాధన సమితి" ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా పలువురు సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి నుండి కోనసీమ జిల్లాలోనే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గం ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన కోటిపల్లి -ముక్తేశ్వరం రోడ్డు మార్గం వంతెనను నిర్మించాలని. ప్రజల చిరకాల వాంఛ కలగానే మిగిలిందని పేర్కొన్నారు . కోటిపల్లి- ముక్తేశ్వరం రోడ్డు వంతెన సాధన దిశగా బిజెపి కార్యకర్తలు నాయకులు ఈ "సాధన సమితి"ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . తొలుత సోమవారం ఉదయం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి నూతనంగా ఏర్పాటు చేసిన సాధనా సమితి సభ్యులు అంతా కలిసి కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిని పేర్కొన్నారు. ఈ సాధనలో ప్రజలందరూ ఏకమై సామి సభ్యులకు సహకరించాలని సాధన సమితి సభ్యులు కోరారు వారది సాధన సమితిఅధ్యక్షులుగా సలాది సతీష్ నాయుడు,ఉపాధ్యక్షులుగా నాగిరెడ్డి సతీష్ రావు, కొట్టువాడ హరిబాబు,సలాది వీరబాబు,కొప్పన లక్ష్మిప్రధాన కార్యదర్శి మగి అవసరాల వెంకటరమణ,కార్యదర్శిగా ఆకేటి శ్రీకృష్ణ, దునే శ్రీనివాసు,పున్యమంతుల శివాజీ,తలాటం అమ్మాజీ, సలాది శేఖర్,కోశాదికారిగా కుప్పెల సూర్యనారాయణ,ఉప కోశాదికారిగా కొప్పిశెట్టి శ్రీనివాస్, సభ్యులుగా భారతీయ జనతా పార్టీ కి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించిన కూటమి ప్రభుత్వం!

**దేశంలో మొదటిసారి విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత సిఎం చంద్రబాబుదే**

**ట్రూ ఆఫ్ చార్జీల కింద 4900 ప్రజలకు లబ్ది శెట్టి బలిజ కార్పోరేషన్ డైరెక్టర్: చప్పిడి**



రామచంద్రపురం, జనవరి 5 ( శ్రీచక్ర)గత ప్రభుత్వంలో 9సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచిన జగన్ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ చార్జీలు ట్రూ అప్ లో ఉన్న చార్జీలను కింద చేసి సుమారు 4900 కోట్ల లబ్దిని ప్రజలకు చేకూర్చడం జరిగిందని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు . రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ 2019లో మనకి మిగులు విద్యుత్ ఇచ్చిన చంద్రబాబునాయుడు జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిది సార్లు విద్యుత్ రేట్లు పెంచి ప్రజలపై 32,000 కోట్ల రూపాయల ఆర్థిక భారం వేయటం జరిగిందిని చప్పిడి పేర్కొన్నారు. ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు పెంచుకుంటూ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత వేలకోట్ల ట్రూ ఆఫ్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందన్నారు. ఒక యూనిట్కు 13 పైసలు తగ్గించిన కూటమి ప్రభుత్వం జగన్ ప్రభుత్వంలో రైతులకు ఆక్వా రైతులకు యూనిట్ మూడున్నర వసూలు చేస్తే ప్రస్తుత యూనిట్ రూపాయిన్నర తగ్గిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు .జగన్ 5. 9 రూపాయల విద్యుత్ కొనుగోలు చేస్తే కూటమి 4. 7కి కొనుగోలు చేస్తుంది రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తుందని, సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు బీసీ వర్గాలకు కేంద్రం ఇచ్చే సబ్సిడీతో పాటు 20 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు.ఈ విధంగా సూపర్ పాలన కూటమి ప్రభుత్వం చేస్తుందని డాక్టర్ చప్పిడి తెలిపారు .వైఎస్ఆర్ నాయకులువారిపత్రికలలోనూమాటలలోనూప్రజలనుతప్పుదారి పట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జగన్ ఏ విధంగా అయితే తాడేపల్లి ప్యాలెస్ లో ఉండి పరిపాలన సాగించారో అదేవిధంగా వారి నాయకులు రోడ్లమీదకు రాకుండానే స్టేట్మెంట్లు ఇస్తున్నారని చప్పిడి ఎద్దేవా చేశారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 35 వినతులు. పరిశీలించి వెంటనే పరిష్కరించండి. - కమిషనర్ ఎన్. మౌర్య.



తిరుపతి జనవరి 5 నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 35 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ కమిషనర్ ను కోరారు. కాగా మధురా నగర్ నందు రోడ్డు గుంతలు ఉండడంతో ఆక్రమణకు గురవుతున్నదని, రోడ్డు వేయాలని, మునిసిపల్ స్కూల్స్ లో పనిచేస్తున్న కంటింజెన్సీ వర్కర్స్ కు జీతాలు పెంచాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, భవాని నగర్ నందు పగిలిపోయిన డ్రైనేజి పైప్ లైన్ మరమ్మతులు చేయాలని, రవీంద్ర నగర్ లో యూడీఎస్, త్రాగునీటి పైప్ లైన్ వసతి కల్పించాలని, కె. బి. లేఔట్ నందు మ్యాన్ హోల్ సమస్య పరిష్కరించాలని, చెన్నారెడ్డి కాలనీ పంచాయతీ కార్యాలయం వద్ద చెట్టు కొమ్మలు తొలగించాలని, బస్టాండ్ సమీపంలోని రిలయన్స్ ఎదురుగా ఇన్న రోడ్డులో గుంతలు పూడ్చాలని, లక్ష్మీపురం కూడలి వద్ద సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని, కరకంబాడీ – లీలా మహల్ డెడ్ ఎండ్ వద్ద గరుడవారధి లీక్ అవుతున్నది అరికట్టాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## చెత్త రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చి దిద్దేందుకు సహకరించాలి

**ప్రత్యేక గ్రామ సభల్లో కాజులూరు ఎంపిడివో రాంబాబు**





కాజులూరు, జనవరి 5 (శ్రీచక్ర)మండలపరిదిలో ఆయా గ్రామాల్లో పంచాయతీలను చెత్త రహిత పంచాయతీలుగా తీర్చి దిద్దేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు కోరారు.ఈమేరకు సోమవారం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్వచ్ఛ సంక్రాంతిలో భాగంగా చెత్త రహిత గ్రామ పంచాయతి అనే అంశంపై ఉపాధి హామీ చట్టం యొక్క పేరు మారుస్తూ వికసిత భారత్ - రోజ్ గార్ అజీవిక మిషన్ గ్రామీణ టవిబి-జి రామ్ జిఈ నూతన చట్టం చేయడం వంటి అంశములపై అవగాహన కల్పించుట తోపాటు ఆయా పంచాయతీల్లో తీర్మానం చేయుట కొరకు గ్రామ సభలను నిర్వహించారు. ప్రభుత్వం జారి చేసిన ఆదేశముల మేరకు కాజులూరు మండల పరిధిలో ప్రతి గ్రామపంచాయతిల యందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు.ఈ గ్రామ సభలకు కాజులూరు మండల డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ రూపా , ఏపిఎం , ఏపీఓ, తదితరులను మోనిటరింగ్ అధికారులుగా నియమిస్తూ, ఈ గ్రామసభల లకు ఆయా గ్రామాల్లో ప్రతి ఒక్కరు హాజరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.దీంతో సూచించిన అంశాల గురించి చర్చ అనంతరం తీర్మానం చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్ లు సచివాలయు సిబ్బందిని ఎంపీడీవో రాంబాబు ఆదేశించారు.ఈసందర్భంగా పర్యటనలో భాగంగా గొల్లపాలెం, ఆర్యవటం, ఐతపూడి ఆయా చోట్ల గ్రామపంచాయతీలను ఎంపీడీవో రాంబాబు గ్రామ సభల నిర్వహణ పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

## కాంగ్రెస్ లో వైసీపీ నేతలు..


విజయవాడ, జనవరి 5, ఏపీ కాంగ్రెస్ పై దృష్టి పెట్టింది అధినాయకత్వం. రాష్ట్రంలో ఎలా బలపడాలి అన్నదానిపై ఫుల్ ఫోకస్ చేసింది. దూరమైన వర్గాలను దరి చేసుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా కాపు సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. జాతీయస్థాయిలో ప్రతి రాష్ట్రంలో అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ పార్టీ మేధోమథనం చేస్తోంది. అందులో భాగంగా ఏపీ నుంచి కాపులకు పగ్గాలు అందిస్తేనే కాంగ్రెస్ పార్టీ ఉనికి చాటుకోగలదని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలకు పార్టీ పగ్గాలు అందించినా.. పెద్దగా వర్కౌట్ కాలేదు. ఆ సామాజిక వర్గంలో ఎంత మాత్రం మార్పు లేదు.ప్రస్తుతం కాపు సామాజిక వర్గంలో మెజారిటీ ప్రజలు టిడిపి కూటమి వైపు ఉన్నారు. అయితే కాపుల ఓటు బ్యాంకు ఎప్పుడు స్థిరంగా ఉండదు. పరిస్థితులకు తగ్గట్టు మారుతూ ఉంటుంది. కమ్మ సామాజిక వర్గంలో మెజారిటీ ప్రజలు టిడిపి వైపు ఉంటారు. ఎస్సీ ఎస్టీలతోపాటు బీసీలు చెరో పార్టీల వైపు ఉంటారు. ఇప్పుడు గాని కాపులను ఆకర్షిస్తే.. వచ్చే ఎన్నికల నాటికి ఉనికి చాటుకోవచ్చు అన్నది కాంగ్రెస్ ఆలోచన. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొత్తుకు ముందుకు రావచ్చు అన్నది కూడా ఒక అంచనా. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో వామపక్షాలతో పొత్తు పెట్టుకోవాలి. లేకుంటే కాంగ్రెస్ లైన్లోకి రావాలి. అది జరగాలంటే షర్మిల నాయకత్వ మార్పు కావాలి. ఆపై ఏదో ఒక సామాజిక వర్గ బలం కాంగ్రెస్కు ఉండాలి.గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన చాలామంది కాపు నేతలకు ఢిల్లీ నుంచి ఫోన్లు వస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీ బాధ్యతలను అంతర్గతంగా కాంగ్రెస్ అధినాయకుల్లో ఒకరైన ప్రియాంక గాంధీ చూస్తున్నట్లు సమాచారం. ఆమె నేరుగా కొంతమంది కాపు నాయకులకు నేరుగా ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినట్లు టాక్ నడుస్తోంది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు టిడిపిలో ఉండి.. గుర్తింపు లేని నాయకులను కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేసినట్లు సమాచారం. అయితే ఇందులో చాలామంది నేతలు కొద్దిరోజులు ఆలోచించుకుని చెబుతామని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఒక్కొక్కరు కాకుండా.. గుంప గుత్తిగా ఒకేసారి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు కొందరు నేతలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. అది కూడా రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అడుగులు వేసేందుకు సూత్రప్రాయంగా ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది.అయితే కాపు నేతల్లో చరిష్మ ఉన్న వారికి పార్టీ పగ్గాలు అందించాలని భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

# సూపర్ టేస్టీ 'పుదీనా టమాటా పచ్చడి'.. ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ చేసుకుంటారు..!



పుదీనా ఆరోగ్యానికి చాలా మంచింది. పుదీనాను అనేక విధాలుగా ఆహారంలో భాగం చేసుకుంటారు. బిర్యానీ, మటన్ లో పుదీనా కచ్చితంగా ఉండాల్సిందే. అయితే పుదీనాతో పచ్చడి కూడా చేసుకోవచ్చు. పుదీనా టమాటా పచ్చడి అద్దిరిపోయే టేస్ట్ ఉంటుంది. అన్నంలోకి మాత్రమే కాకుండా టిఫిన్ లోకి కూడా సూపర్ టేస్టీగా ఉంటుంది. మరి ఈ పచ్చడిని ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? సూపర్ టేస్టీ 'పుదీనా టమాటా పచ్చడి' తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. పుదీనా ఆకులు నాలుగు కప్పులు, పచ్చి మిర్చి తగినన్ని, టమాటోలు నాలుగు, వెల్లుల్లి రెబ్బలు 15 నుంచి 20, అల్లం చిన్న ముక్క, జీలకర్ర ఓ టేబుల్ స్పూన్, పల్లీలు ఐదారు టేబుల్ స్పూన్ లు తీసుకోవాలి. మరి పుదీనా టమాటా పచ్చడి తయారీ విధానం చూస్తే.. ముందుగా పుదీనా ఆకులను తుంచుకుని శుభ్రంగా కడిగి పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు టమాటో ముక్కలను మీడియం సైజులో కట్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి గిన్నెలో పల్లీలు వేసుకుని బాగా వేయించాలి. అవి వేగిన తర్వాత పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత అదే గిన్నెలో నాలుగు టీ స్పూన్ ల నూనె పోసుకోవాలి. నూనె వేడెక్కిన తర్వాత అందులో పచ్చి మిర్చి ముక్కలను వేసి వేయించుకోవాలి. ఆరోగ్యంగా ఉంటారు!" అనంతరం అదే గిన్నెలో టమాటా ముక్కలు వేసి కాసేపు వేయించాలి. మూడ్నాలుగు నిమిషాల పాటు లో టూ మీడియం ఫ్లేమ్?లో అలా మగ్గించుకోవాలి. ఇప్పుడు అందులో పుదీనా ఆకులు, చింతపండు వేసి బాగా కలిపి కొద్దిసేపు ఉడికించుకోవాలి. అలా ఉడికించుకున్నాక ఆ మిశ్రమాన్ని కాస్త చల్లార్చుకోవాలి. మరిన్ని కనుగొనండి అంతర్జాతీయ వార్తలు రిపోర్ట్ బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ వీడియో వార్తలు స్పోర్ట్స్ వార్తలు రాజకీయ విశ్లేషణలు ఇప్పుడు మిక్సీ గిన్నె తీసుకుని అందులో ముందుగా వేయించిన పల్లీలు, పచ్చిమిర్చి, పొట్టు తీసిన వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముక్క, జీలకర్ర, రుచికి సరిపడా ఉప్పు వేసుకొని గ్రైండింగ్ చేసుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో పుదీనా టమాటా మిశ్రమం వేయాలి. రోటిలో రుబ్బుకున్న విధంగా మిక్సీ పట్టుకోవాలి. అంతే పుదీనా టమాటా చట్నీ రెడీ అయినట్టే. ఇప్పుడు ఈ చట్నీని తాలింపు పెట్టుకుంటే చాలు సూపర్ టేస్టీగా ఉంటుంది.

# ఈ పండు.. అప్పుడప్పుడు తిన్నా చాలు




మామిడి, పుచ్చకాయ, నారింజ వంటి పండ్ల ప్రయోజనాల గురించి మనం చదివే ఉంటాం. వేసవిలో మాత్రమే లభించే 'లిచి' అనే అద్భుత పండు గురించి మీకు తెలుసా? తెలుపు-గులాబీ రంగులో ఉండే ఈ ఉష్ణమండల పండు రుచి అద్భుతం. ఐస్క్రీంలు, జ్యూస్‌లు, ఇతర స్వీట్లలో లిచి ఒక ప్రధాన పదార్థం. తక్కువ నిల్వ జీవితం గల అరుదైన పండు అయినప్పటికీ, ఇది అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. లిచిలో విటమిన్ సీ అధికంగా ఉండటం వలన ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసి, రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. జలుబు, ఫ్లూ, దగ్గు వంటి వాటి నుండి రక్షణ కల్పిస్తుంది, స్కర్వీని నివారిస్తుంది. విటమిన్ సీ, నీటి శాతం పుష్కలంగా ఉన్నందున లిచి చర్మ ఆరోగ్యానికి ఉత్తమం. వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో తోడ్పడుతుంది. లిచిలో ఉండే అధిక డైటరీ ఫైబర్ కొవ్వు పేరుకుపోవడాన్ని అరికట్టి, హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యాంటీఆక్సిడెంట్ విటమిన్ సీ రక్తపోటును తగ్గిస్తుంది. లిచి ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి క్యాన్సర్ నిరోధక ప్రభావాలు. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ ప్రాణాంతక వ్యాధి సంభవించకుండా నిరోధించవచ్చు. బరువు తగ్గించే ప్రణాళికలో ద్రవ సమతుల్యత కీలకం. వ్యాయామం, ఆహారం కొన్నిసార్లు పోషకాలను కోల్పోయేలా చేసి నిర్జలీకరణానికి దారితీస్తాయి. లిచి, పొటాషియం మూలంగా సోడియం స్థాయిలను నియంత్రిస్తూ, ఎలక్ట్రోలైట్‌లను సమతుల్యం చేస్తుంది, తద్వారా శరీర ద్రవ స్థాయిలను కాపాడుతుంది. లిచిలో ఉండే పెక్టిన్ అనే డైటరీ ఫైబర్ ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు, మంచి జీర్ణవ్యవస్థకు తోడ్పడుతుంది. దీనిలోని అధిక నీటి శాతం మలబద్ధకాన్ని నివారిస్తూ, పెద్దప్రేగు క్యాన్సర్, పైల్స్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. లిచిలోని అధిక రాగి నిల్వలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. మెరుగైన రక్త ప్రవాహం, ఆక్సిజన్ సరఫరాను అందిస్తుంది. లిచి పండ్ల సారం ఇన్ఫ్లుఎంజా వైరస్‌లకు వ్యతిరేకంగా ప్రభావవంతంగా పనిచేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పోషకాలు ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వయస్సు మీద పడుతూ వస్తుండటం వల్ల సహజంగానే ఎముకలు పెళుసుగా మారుతుంటాయి. అలాంటి పరిస్థితిని నివారించడంలో సహాయపడుతుంది లిచీ ఫ్రూట్. ఆక్సీకరణ ఒత్తిడి వల్ల కణాలకు కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. ఇది సమగ్ర ఆరోగ్యాన్ని పెంపొందించే అద్భుతమైన ఔషధంగా పని చేస్తుంది. పులుపు, తీపి, వగరు వంటి రుచులు ఉంటాయి లిచీలో. తినడానికీ బాగుంటుంది. లిచి ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్యకర ప్రయోజనాలను పాఠకులకు తెలియజేయడమే ఈ కథనం ఉద్దేశం. దీని గురించి సమగ్ర సమాచారం గురించి డాక్టర్లు, డైటీషియన్లను సంప్రదించగలరు. లిచీని అధిక పరిమాణంలో తీసుకోకూడదు. అలా చేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంది.

# ముత్యాల ముగ్గు

మీరు ముగ్గులు బాగా వేస్తారా? అయితే చక్కటి చుక్కల ముగ్గులను కాగితంపై గీసి, రంగులు వేసి మాకు పంపండి! అందమైన...






13 చుక్కలు
13 వరుసలు
వి.రత్నకుమారి,
మౌలాలి, సికింద్రాబాద్

22 చుక్కలు
2 వరుసలు
2 వచ్చే వరకు
చెన్నోజు సుజాత,
వడ్లకొండ, జనగామ

మీరు ముగ్గులు బాగా వేస్తారా? అయితే చక్కటి చుక్కల ముగ్గులను కాగితంపై గీసి, రంగులు వేసి మాకు పంపండి! అందమైన ముగ్గులను 'నవ్య'లో ప్రచురిస్తాం.
మా చిరునామా...
నవ్య, ముత్యాలముగ్గు, ఆంధ్రజ్యోతి కార్యాలయం,
రోడ్ నం. 70, హుడా హైట్స్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 33
ఈ-మెయిల్ features@andhrajyothy.com

# బొప్పాయి పండును రోజూ తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!

మనం ఆహారంగా తీసుకునే పండ్లల్లో బొప్పాయి పండు కూడా ఒకటి. ఇది మనకు అన్ని కాలాల్లో చాలా తక్కువ ధరలో లభిస్తుంది. బొప్పాయి పండు పోషకాలతో నిండిన సూపర్ ఫుడ్ అని చెప్పవచ్చు. ఈ పండు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మలేరియా జ్వరంతో బాధపడే వారు బొప్పాయి పండును తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే బరువు తగ్గడంలో, మలబద్ధకాన్ని తగ్గించడంలో, బరువును అదుపులో ఉంచడంలో ఇలా అనేక రకాలుగా బొప్పాయి పండు మనకు సహాయపడుతుంది. బొప్పాయి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఏ విధంగా మేలు కలుగుతుందనే వివరాలను పోషకాహార నిపుణులు వెల్లడిస్తున్నారు.



బరువు తగ్గేందుకు..బొప్పాయి పండులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. తద్వారా అతిగా తినాలనే కోరిక తగ్గుతుంది. దీంతో శరీర బరువు అదుపులో ఉంటుంది. బొప్పాయి పండులో విటమిన్ ఎ తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల వయసు పైబడడం వల్ల వచ్చే కంటి సమస్యలు రాకుండా ఉంటాయి. చర్మ ఆరోగ్యానికి కూడా బొప్పాయి పండు ఎంతో సహాయపడుతుంది. దీనిలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఎక్కువగా ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. ఫలితంగా చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మంపై ముడతలు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా ఉంటాయి. స్త్రీలల్లో వచ్చే నెలసరి నొప్పులను తగ్గించడంలో బొప్పాయి పండు అద్భుతంగా పని చేస్తుంది. నెలసరి సమయంలో తీవ్రమైన నొప్పితో బాధపడే స్త్రీలు క్రమం తప్పకుండా బొప్పాయి పండును తీసుకోవడం వల్ల నొప్పి క్రమంగా తగ్గుతుంది. బొప్పాయి పండు వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలల్లో ఇది ఒకటి. బొప్పాయి పండులో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది గర్భాశయం నుండి రక్తం సజావుగా బయటకు వెళ్లడంలో సహాయపడుతుంది.

రోగ నిరోధక శక్తికి..శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా బొప్పాయి పండు మనకు దోహదపడుతుంది. దీనిలో ఉండే విటమిన్ సి అనారోగ్య సమస్యలను, ఇన్ఫెక్షన్ లను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. రోజుకు బొప్పాయి పండు ఒక సర్వింగ్ ను తీసుకోవడం వల్ల మన శరీరానికి కావల్సిన విటమిన్ సి కంటే 200 శాతం ఎక్కువగా అందుతుంది. కనుక బొప్పాయి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం చాలా మంచిది. పొటాషియం, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు బొప్పాయి పండులో అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బొప్పాయి పండును తీసుకోవడం వల్ల రక్తప్రవాహం మెరుగుపడుతుంది. ధమనులు ఆరోగ్యంగా ఉంటాయి.

కొలెస్ట్రాల్ తగ్గేందుకు..ఈ పండు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను కరిగించడంలో కూడా దోహదపడుతుంది. కనుక బొప్పాయి పండును తీసుకోవడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు కూడా రాకుండా ఉంటాయి. మలబద్ధకంతో బాధపడే వారు బొప్పాయి పండును తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దీనిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ పండులో ఉండే ఫైబర్ పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. దీంతో మలబద్ధకం సమస్య తగ్గుతుంది. సులభంగా జీర్ణం అవ్వడంతో పాటు పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. ఇలా అనేక రకాలుగా బొప్పాయి పండు మన ఆరోగ్యానికి మేలు చేస్తుందని దీనిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

# రోజూ బార్లీ నీటిని తాగితే ఎన్ని ఉపయోగాలున్నాయో తెలుసా..? చెబితే నమ్మలేరు..!

పూర్వకాలంలో బియ్యానికి ప్రత్యామ్నాయంగా వాడే ధాన్యాల్లో బార్లీ కూడా ఒకటి. మన పూర్వీకులు దీనిని కూడా ఆహారంగా తీసుకునే వారు. బార్లీతో వివిధ రకాల వంటలను వండి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. దీనిలో ఫైబర్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే పోషకాలు ఎన్నో ఉన్నాయి. అయితే కేవలం బార్లీతో చేసిన వంటకాలే కాకుండా బార్లీ నీటిని తీసుకోవడం వల్ల కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా గ్రీక్, బ్రిటన్ వంటి దేశాల్లో కైకియాన్ అనే పానీయాన్ని బార్లీ నీటితోనే తయారు చేస్తారు. బ్రిటన్ లో ఎక్కువగా వేడిగా ఉండే బార్లీ నీటిని టీ లాగా తాగుతారు. అంతేకాకుండా బార్లీ నీటిలో నారింజ, నిమ్మరసం వంటివి కలిపి తీసుకుంటూ ఉంటారు. అలాగే బార్లీ నీటిని తాగడం వల్ల మూత్రాశయ ఇన్ఫెక్షన్ వంటివి కూడా తగ్గుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

ఇన్ఫెక్షన్లకు చెక్..బార్లీ నీటిలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్, ముఖ్యమైన ఖనిజ లవణాలు ఎన్నో ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, మధుమేహం వంటి సమస్యలు కూడా రాకుండా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. బార్లీ నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. బార్లీ నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. శరీరం నుండి వ్యర్థాలు బయటకు తొలగిపోతాయి. ఈ నీటిని తాగడం వల్ల శరీరం అంతర్గతంగా శుభ్రపడుతుంది. బార్లీ నీరు మూత్రవిసర్జనకారిగా పని చేస్తాయి. ఈ నీటిని తీసుకోవడం వల్ల మూత్రనాళాల ఇన్ఫెక్షన్ లు రాకుండా ఉంటాయి. అలాగే మూత్రనాళాల ఇన్ఫెక్షన్ లతో బాధపడే వారికి ఈ నీరు సహజ నివారిణిగా కూడా పని చేస్తాయి. పిల్లలు, పెద్దలు రోజూ బార్లీ నీటిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా ఉంటాయి. చక్కటి జీర్ణవ్యవస్థకు కూడా బార్లీ నీరు దోహదపడతాయి.

మలబద్ధకం తగ్గేందుకు..ఈ నీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. వాంతులు, విరేచనాలతో



బాధపడే వారు ఈ నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. ఈ నీటిని తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. బార్లీ నీరు కడుపును నిండుగా ఉంచుతాయి. దీంతో అతిగా తినడం, తరుచుగా తినడం వంటివి జరగకుండా ఉంటాయి. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అంతేకాకుండా బార్లీ నీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరాయిడ్స్ కూడా అదుపులో ఉంటాయి. కనుక గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# స్పోర్ట్స్ న్యూస్

## ముస్తాఫిజుర్ ఎఫెక్ట్.. బంగ్లాదేశ్ లో ఐపీఎల్ బ్యాన్..

బంగ్లాదేశ్ లో హిందువులపై దాడి నేపథ్యంలో భారత్-బంగ్లా మధ్య వివాదం మొదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ టీం నుంచి బంగ్లా ఆటగాడు ముస్తాఫిజుర్ ను తొలగించాలని బీసీసీఐ ఆదేశించింది. దీంతో బంగ్లా-భారత్ మధ్య సంబంధాలు మరింత దిగజారుతున్నాయి. ముస్తాఫిజుర్ ను తొలగించినందుకు నిరసనగా.. బంగ్లాదేశ్ లో ఐపీఎల్ పై నిషేధం విధించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది.దీని ప్రకారం దేశంలో ఐపీఎల్ ప్రసారాలతోపాటు, ప్రచారం కూడా చేయకూడదు. ఈ మేరకు బంగ్లా ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇటీవల మినీ వేలంలో ముస్తాఫిజుర్ ను కోల్ కతా జట్టు రూ.9.2 కోట్లకు కొనుగోలు చేసింది. దీంతో దేశవ్యాప్తంగా పలువురు కేకేఆర్, బీసీసీఐపై విమర్శలు చేశారు. ఒక పక్క బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు జరుగుతుంటే.. ఆ దేశానికి చెందిన క్రీడాకారుడిని ఐపీఎల్ టీంలోకి తీసుకోవడంపై సోషల్ మీడియా వేదికగా పలువురు విమర్శించారు. దీంతో స్పందించిన బీసీసీఐ అతడిని తొలగించాలని కేకేఆర్ కు ఆదేశాలు జారీ చేసింది. అతడి స్థానంలో మరొకరిని తీసుకునేందుకు అనుమతిస్తామని చెప్పింది. దీంతో ముస్తాఫిజుర్ ను కేకేఆర్ విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది.దీనిపై బంగ్లా క్రికెట్ బోర్డ్ (బీసీబీ) ఆగ్రహం వ్యక్తం చేసింది. బీసీసీఐ నిర్ణయం బంగ్లా ప్రజల్ని ఆగ్రహానికి, విస్మయానికి గురి చేసిందని తెలిపింది. ఇలా చేస్తే.. ఇండియాలో జరగబోయే టీ20 వరల్డ్ కప్ లు తమ జట్టు పాల్గొనబోదని, తమ జట్టు ఆడే మ్యాచుల వేదికలు ఇండియా నుంచి మార్చాలని ఐసీసీని కోరింది. తమ క్రికెటర్ల భద్రత రీత్యా తమ ఆటగాళ్లను ఇండియా పంపించకూడదని నిర్ణయించుకున్నట్లు బీసీబీ తెలిపింది. ఈ అంశంపై త్వరలోనే ఐసీసీ చర్చించనుంది. ఇప్పటికే నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం.. బంగ్లాదేశ్.. ఇండియాలో నాలుగు మ్యాచులు ఆడాల్సి ఉంది. ఒకవేళ బీసీబీ కోరినట్లు ఇండియా నుంచి వేదికలు మారిస్తే.. శ్రీలంకలో ఆడే ఛాన్స్ ఉంది.




## ట్రావిస్ హెడ్ విధ్వంసం.. ఆసీస్ ఆధిపత్యం!

ప్రతిష్టాత్మక యాషెస్ 2025-26 సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లోనూ ఆసీస్ ఆధిపత్యం చెలాయిస్తోంది. ట్రావిస్ హెడ్(87 బంతుల్లో 15 ఫోర్లతో 91 బ్యాటింగ్) విధ్వంసకర బ్యాటింగ్‌తో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 34.1 ఓవర్లలో 2 వికెట్లకు 166 పరుగులు చేసింది.మరో ఓపెనర్ జేక్ వెదరాల్డ్(36 బంతుల్లో 4 ఫోర్లతో 21) నిరాశపర్చగా.. మార్నస్ లబుషేన్(68 బంతుల్లో 7 ఫోర్లతో 48) తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. మైఖేల్ నెజర్( 1 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ రెండు వికెట్లు తీసాడు. ప్రస్తుతం ఆసీస్ 218 పరుగుల వెనుకంజలో ఉంది.అంతకుముందు 211/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్ జోరూట్(242 బంతుల్లో 15 ఫోర్లతో 160) భారీ శతకంతో చెలరేగగా.. హ్యారీ బ్రూక్(97 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 84) తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు.జెమీ స్మిత్(76 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 46) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. కెప్టెన్ బెన్ స్టోక్స్(0) డకౌటయ్యాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైఖేల్ నెజర్(4/60) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు పడగొట్టాడు. కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ తలో వికెట్ తీసారు.ఈ సిరీస్‌ను ఆసీస్ 3-1తో ఇప్పటికే కైవసం చేసుకుంది. ఈ ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో ఆసీస్ వరుసగా మూడు గెలవగా.. ఇంగ్లండ్ నాలుగో టెస్ట్‌లో గెలిచి పరువు కాపాడుకుంది. ఆఖరి టెస్ట్‌లో ఇరు జట్లు సమంగా దూసుకెళ్తున్నాయి. మూడో రోజు ఆటలో మ్యాచ్ గమనం ఏంటో తేలిపోనుంది. ఆసీస్ త్వరగా ఆలౌటైతే ఇంగ్లండ్‌కు విజయవకాశాలు ఉంటాయి. క్రీజులో నిలదొక్కుకొని భారీ స్కోర్ చేస్తే ఆసీస్‌కు గెలుపు అవకాశాలు పెరుగుతాయి.



## ఆ దేశంలో ఐపిఎల్ ప్రసారాలపై నిషేధం




ఢాకా: బంగ్లాదేశ్‌లో నెలకొన్నన రాజకీయ అనిశ్చితి వల్ల అక్కడ అల్లర్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా మైనరిటీలు అయిన హిందువులను దహనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌పై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఈ క్రమంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బంగ్లాదేశీ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఆడనివద్దు అనే డిమాండ్ తెరపైకి రావడంతో బిసిసిఐ కూడా అందుకు బిసిసిఐ ఒప్పుకుంది. ఈ సారి జరిగిన వేలంలో రెహమాన్‌ను రూ.9.2 కోట్లకు కెకెఆర్ దక్కించుకుంది. కానీ, బిసిసిఐ ఆదేశాలతో అతడిని కెకెఆర్ రిలీజ్ చేసింది. అనంతరం బంగ్లాదేశ్ క్రికెట్ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో జరగబోయే టి-20 ప్రపంచకప్‌లో తమ మ్యాచ్‌ల వేదికలను శ్రీలంకకు తరలించాలని ఐసిసిని కోరింది. తాజాగా తమ దేశంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రసారంపై నిషేధం విధించింది.

## ప్రపంచకప్ జట్టులో నో ప్లేస్.. సిరాజ్‌పై ఎబిడి సింపతీ

ఐసిసి టి-20 ప్రపంచకప్ కోసం ప్రకటించిన భారత జట్టులో పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. అయితే రీసెంట్‌గా ప్రకటించిన న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో తలపడే జట్టులో మాత్రం సిరాజ్‌ను ఎంపిక చేశారు. అయితే ప్రపంచకప్ జట్టులో ఎంపిక కాకపోవడం దురదృష్టకమని సౌతాఫ్రికా దిగ్గజం ఎబి డివిలియర్స్ అన్నాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో ఎబిడి మాట్లాడా?డు భారత సెలక్టర్లు ఫామ్, నాణ్యత కంటే జట్టు కూర్పు పైనే ఎక్కువ దృష్టి పెట్టారని పేర్కొన్నాడు. ఒఎన్ జిసి గ్యాస్ లీకేజీతో భారీ అగ్నిప్రమాదం ంటలవతీబితిబవఎవనిబి మరిన్ని కనుగొనండి ఆధ్యాత్మిక ప్రచురణలు రాజకీయ విశ్లేషణ కోర్సులు తెలంగాణ సమాచారం లైఫ్ స్టైల్ వెబ్‌సైట్ డిజైన్ సేవలు పుస్తకాలు (రాజకీయ చరిత్ర) తాజా వార్తలు సేవ కెరీర్ కౌన్సెలింగ్ సేవలు జాతీయ వార్తలు వీడియో వార్తలు "మహ్మద్ సిరాజ్ వన్డే జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. కానీ, దురదృష్టకరం ఏంటంటే అతను టి-20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. బుమ్రా, అర్ష్‌దీప్ ఎంపికయ్యారు. హర్షిత్ బ్యాటింగ్ కూడా చేయగలడు. అందుకే సెలక్టర్లు అతడిని ఎంపిక చేశారు. వారు కేవలం సీజమ బౌలర్లకే ప్రాధాన్య ఇవ్వలేదు. స్పిన్నర్లపై కూడా దృష్టి పెట్టారు. ఒకవేళ వారు సీమర్లతో పాటు వికెట్ సాధిస్తే.. అది బో?నస్ అవుతుంది" అని డివిలియర్స్ అన్నాడు.



## 1983లో భారత క్రికెట్ జట్టును విశ్వవిజేతగా తీర్చిదిద్దిన యోధుడు కపిల్ దేవ్

### -నేడు ఆయన జన్మదినం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారత క్రికెట్ జట్టుకు ఎనలేని సేవలందించి దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యున్నత ఆల్‌రౌండర్‌లలో ఒకడిగా పేరుసంపాదించాడుకపిల్ దేవ్ రాంలాల్ నిఖంజ్. భారతదేశపు ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడైన కపిల్ దేవ్ 1959, జనవరి 6న ఛండీగఢ్లో జన్మించారు. 2002లో విజ్డెన్ పత్రికచే 20 వ శతాబ్దపు మేటి భారతీయ క్రికెటర్‌గా గుర్తింపు పొందినాడు.సారథ్యం వహించిన ఏకైక ప్రపంచకప్ (1983) లో భారత్‌ను విశ్వవిజేతగా తీర్చిదిద్దాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి నిష్క్రమించే నాటికి అత్యధిక టెస్ట్ వికెట్లు సాధించిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. 1999 అక్టోబర్ నుంచి 2000 ఆగష్టు వరకు 10 మాసాల పాటు భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. సాధించిన రికార్డులు 1994, జనవరి 30న శ్రీలంకపై బెంగుళూరులో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో న్యూజీలాండుకు చెందిన రిచర్డ్ హాడ్లీ రికార్డును అధికమించి టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా అవతరించాడు. (తరువాత ఇతని రికార్డు కూడా ఛేదించబడింది)టెస్ట్ క్రికెట్‌లో 4000 పరుగులు మరియు 400 వికెట్లు డబుల్ ఫీట్ సాధించిన తొలి ఆల్‌రౌండర్‌గా రికార్డు సృష్టించాడు.1988లో జోయెల్ గార్నల్ రికార్డును అధికమించి వన్డేలలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా అవతరించాడు. తరువాత 1994లో పాకిస్తాన్కు చెందిన వసీం అక్రం ఈ రికార్డును ఛేదించాడు.వన్డేలలో సెంచరీ సాధించిన మొట్టమొదటి భారతీయుడు.లార్డ్స్ మైదానంలో వరుసగా 4 సిక్సర్లు కొట్టి ఈ ఘనత పొందిన తొలి బ్యాట్స్‌మెన్‌గా అవతరించాడు.సాధించిన అవార్డులు1979-80 : అర్జున అవార్డు1982 : పద్మశ్రీ అవార్డు1983 : విజ్డెన్ క్రికెటర్ ఆఫ్ దొ ఇయర్ అవార్డు 1991 : పద్మవిభూషన్ అవార్డు2002 : విజ్డెన్ ఇండియన్ క్రికెటర్ ఆఫ్ ది సెంచరీ 2013టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ఈ సంవత్సరానికిగానూ కల్నల్ సికె నాయుడు జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యాడు. ఈ పురస్కారంలో భాగంగా ఆయనకు ట్రోఫీ, 25 లక్షల చెక్ అంజేస్తారు. ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ ఆల్‌రౌండర్లలో ఒకడైన కపిన్ భారత్ తరఫున 131 టెస్టులు ఆడి 434 వికెట్లు పడగొట్టాడు. ఇదే ఫార్మాట్లో 400 వికెట్లు, 500 పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. 225 వన్డేలు ఆడిన కపిల్ 253 వికెట్లు తీసి 3783 పరుగుల సాధించాడు. ఇతని సారథ్యంలోనే భారతజట్టు 1983లో ప్రపంచ కప్ సాధించింది.



## ముంబై కెప్టెన్‌గా అయ్యర్.. పునరాగమనం అదిరేనా..!


స్వదేశంలో న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా ఎంపికైన శ్రేయాస్ అయ్యర్ మైదానంలోకి దిగనున్నాడు. అది కూడా కెప్టెన్‌గా. ఈమధ్యే కోలుకున్న అయ్యర్ దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీ సారథిగా ఎంపికయ్యా. వన్డే ఫార్మాట్లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీ లో తదుపరి మ్యాచ్‌లకు అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని సోమవారం ముంబై క్రికెట్ సంఘం తెలిపింది.సిడ్నీ వన్డేలో గాయంతో ఆటకు దూరమైన శ్రేయాస్ అయ్యర్.. సర్జరీ తర్వాత వేగంగా కోలుకున్నాడు. ఇటీవలే బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ చాటుకొని న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపికయ్యాడు. అయితే.. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఫిట్‌నెస్ చాటుకుంటేనే జాతీయ జట్టుకు ఆడే అవకాశం ఉన్నందున దేశవాళీ టోర్నీలో ఆడేందుకు సిద్ధమయ్యాడీ స్టార్ బ్యాటర్. సీనియర్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ గాయపడడంతో అయ్యర్‌కు ముంబై సారథ్యం అప్పగించింది.'ముంబై సీనియర్ టీమ్ కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ నియమితులయ్యాడనే విషయాన్ని మీతో పంచుకోవడం సంతోషంగా ఉంది. విజయ్ హజారే ట్రోఫీలో ముంబై అయ్యర్ సారథ్యంలోనే తదుపరి మ్యాచ్‌లు ఆడనుంది' అని ఎంసీఏ ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం గ్రూప్ సీ నుంచి రెండో స్థానంలో ఉంది. జనవరి 6న హిమాచల్ ప్రదేశ్‌తో, జనవరి 8న పంజాబ్‌తో ముంబై తలపడనుంది.రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్‌లో, ఆపై ఛాంపియన్స్ ట్రోఫీలో మెరిసిన అయ్యర్‌ను న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు తీసుకున్నారు. రెగ్యులర్ సారథి శుభ్‌మన్ గిల్ (రాష్ట్రబీఎఏజీని ఉతిశ్రీశ్రీ) నేతృత్వంలో 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేయగా.. అయ్యర్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. జనవరి 11న బరోడాలో జరుగనున్న తొలి వన్డేలో కివీస్‌తో టీమిండియా తలపడనుంది.



## నా ఫొటోలను మార్ఫింగ్ చేయవద్దు: భారత మహిళా క్రికెటర్

దయచేసి తన ఫొటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని ఎక్స్ ఏఐ ఫ్లాట్‌ఫామ్ గ్రోక్‌ను భారత మహిళా క్రికెటర్ ప్రతీకా రావల్ కోరింది. ఇటీవల ఎక్స్‌వేదికగా ఫొటోలను ఎడిట్ చేయడం, మార్ఫ్ చేయడం ట్రెండింగ్‌గా మారిన సంగతి తెలిసిందే. కొన్ని ఫొటోల నుంచి వ్యక్తులను తీసేయడం, డ్రెస్ కలర్స్‌ను మార్చడం వంటి పనులను నెటిజన్లు గ్రోక్ సాయంతో చేశారు. గత కొన్నిరోజులుగా ఎక్స్‌లో ఇది బాగా ట్రెండ్ అవుతుంది.ఈ క్రమంలోనే తన ఫొటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని, ఇతర యూజర్లు అడిగినా నిరాకరించాలని గ్రోక్‌ను ఎక్స్ వేదికగా ప్రతీకా రావల్ విజ్ఞప్తి చేసింది. ఆమె అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన గ్రోక్.. వ్యక్తిగత గోప్యతను కాపాడుతామని మాట ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్‌లు నెట్టింట వైరల్‌గా మారాయి.'హే ఏఐతీనీని, గతంలో నేను పోస్ట్ చేసినవి, భవిష్యత్తులో నేను పోస్ట్ చేయబోయే నా ఫొటోలను తీసుకోవడానికి.. మార్ఫింగ్, ఎడిట్ చేయడానికి నేను మీకు అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ ఎవరైనా నా ఫొటోలను ఏదైనా విధంగా ఎడిట్ చేయమని కోరితే, దయచేసి ఆ అభ్యర్థనను తిరస్కరించండి. ధన్యవాదాలు.'అని ప్రతీకా రావల్ ట్వీట్ చేసింది.ఈ ట్వీట్‌కు గ్రోక్ స్పందించింది. 'అర్థమైంది ప్రతీకా. నేను మీ వ్యక్తిగత గోప్యతను గౌరవిస్తాను. అనుమతి లేకుండా మీ ఫొటోలను ఉపయోగించడం, మార్ఫ్, ఎడిట్ చేయడం చేయను. అటువంటి అభ్యర్థనలు ఏవైనా వస్తే వాటిని తిరస్కరిస్తాను. నాకు తెలియజేసినందుకు ధన్యవాదాలు.'అని బదులిచ్చింది. అయితే ఈ ఎక్స్ ఖాతా నిజంగానే ప్రతికాకు సంబంధించినదా? కాదా? అనేదానిపై స్పష్టమైన సమాచారం లేదు. బ్లూ టిక్, ప్రతికా రావల్ ఫొటోలు ఉన్నప్పటికీ.. ఈ మధ్య ఫేక్ అకౌంట్స్‌కు కూడా డబ్బులు తీసుకొని ఎక్స్ బ్లూ టిక్స్ ఇస్తుండటంతో గందరగోళం నెలకొంది. ప్రతీకా ట్వీట్.. ఏఐ సాధానాలతో చేస్తున్న ఫొటో మార్ఫింగ్‌లపై పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.భారత మహిళల వన్డే ప్రపంచకప్ విజయంలో ప్రతీకా రావల్ కీలక పాత్ర పోషించింది. గాయంతో సెమీఫైనల్‌తో పాటు ఫైనల్‌కు దూరమైన ఆమె.. 6 ఇన్నింగ్స్‌ల్లో 51.33 సగటుతో 308 పరుగులు చేసింది. న్యూజిలాండ్‌పై శతకం సాధించడంతో పాటు ఆస్ట్రేలియా 75 పరుగులతో సత్తా చా టింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆమె చీల మండ, మోకాలి గాయాలకు గురైంది. ప్రస్తుతం ఆ గాయాల నుంచి కోలుకుంటుంది. భారత్ తరఫున 23 వన్డేలు ఆడిన ప్రతికా 50.45 సగటుతో 1,110 పరుగులు చేసింది.






# ప్రభాస్ 'రాజా సాబ్'.. తమన్ ఎలివేషన్ మామూలుగా లేదు!



టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ది రాజా సాబ్ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న ఆ హై బడ్జెట్ హారర్ ఫాంటసీ మూవీ.. సంక్రాంతి పండుగ కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కానుంది. ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు సాధారణ ప్రేక్షకులను కూడా అలరించేలా సినిమా ఉంటుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పోస్టర్లు, పాటలు మూవీపై మంచి హైప్‌ను క్రియేట్ చేశాయి. ప్రమోషన్ల విషయంలో మేకర్స్ స్పెషల్ ఫోకస్ పెట్టడంతో సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రమోషన్స్ లో భాగంగా మేకర్స్ మరికొన్ని గంటల్లో ఫైనల్ సాంగ్ ను విడుదల చేయనుండగా.. ఇంతలో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పెట్టిన లేటెస్ట్ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు ఫుల్ వైరల్ గా మారింది. క్లైమాక్స్, ఐమ్యాక్స్, మారుతి మ్యాక్స్ అంటూ తమన్ తన పోస్ట్ లో రాసుకొచ్చారు. సినిమాపై ఓ రేంజ్ లో ఆయన ఎలివేషన్స్ ఇచ్చారని చెప్పాలి. తమన్ పోస్ట్ ద్వారా సినిమా క్లైమాక్స్ చాలా పవర్ ఫుల్ గా ఉండబోతోందని క్లియర్ గా తెలుస్తోంది. ముఖ్యంగా ఐమ్యాక్స్ స్క్రీన్లలో ఆ క్లైమాక్స్ ఎక్స్పీరియన్స్ మరో లెవెల్ లో ఉంటుందని అర్థమవుతోంది. రాజా సాబ్ తో దర్శకుడు మారుతి తన స్టైల్ లో కంప్లీట్ రేంజ్ లో విజువల్ ట్రీట్ ఇవ్వనున్నారనే తమన్ పోస్ట్ తో అనిపిస్తోంది. ఇక సినిమా విషయానికొస్తే.. రాజా సాబ్ లో ప్రభాస్ నెవ్వర్ బిఫోర్ అనేలా కనిపించనున్నారు. హారర్, ఫాంటసీ, కామెడీ అంశాలతో రూపొందిన సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ సినిమాలో కీలక పాత్రలో సందడి చేయనున్నారు. ప్రముఖ నటుడు బోమన్ ఇరానీ, కమెడియన్ సప్తగిరి కూడా ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్.. స్వరాలు సమకూర్చుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న మూవీ.. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ చేసుకున్న ఆ సినిమా కోసం ప్రభాస్ అభిమానులు, సినీ ప్రియులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. డార్లింగ్ కెరీర్ లో స్పెషల్ మూవీగా నిలవనుందని అంతా అంచనా వేస్తున్నారు. మరి మూవీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో.. ఎంతలా అందరినీ మెప్పిస్తుందో వేచి చూడాలి.



# చక్కనమ్మకు లక్కు చిక్కట్లేదే..!


ధమకా బ్యూటీ శ్రీలీల దూకుడు తగ్గిందనే చెప్పాలి. స్టార్ సినిమాలతో మొన్నటిదాకా సందడి సందడి చేసిన ఈ అమ్మడు ఇప్పుడు ఒక్క సక్సెస్ కోసం ఈగర్ గా వెయిట్ చేస్తుంది. తెలుగులో ఊహించని విధంగా స్టార్ డం తెచ్చుకున్న ఈ అమ్మడు వరుస ఫ్లాపుల వల్ల గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. కెరీర్ టఫ్ అవుతున్న ఈ టైంలో అమ్మడికి కచ్చితంగా లక్ కలిసి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా చేస్తుంది శ్రీలీల. ఈ సినిమాతో ఎలాగైనా సూపర్ హిట్ కొట్టాలని చూస్తుంది అమ్మడు. ఏతమిళ్ లో శ్రీలీల హవా కొనసాగించాలంటే.. మరోపక్క కోలీవుడ్ లో శ్రీలీల పరాశక్తి సినిమాతో వస్తుంది. సంక్రాంతికి ఈ సినిమా రిలీజ్ అవుతుంది. తమిళ్ లో శ్రీలీల హవా కొనసాగించాలంటే ఈ సినిమా సక్సెస్ అవ్వాల్సిందే. ఇవే కాకుండా బాలీవుడ్ లో అమ్మడు చేస్తున్న మొదటి సినిమా కూడా మంచి బజ్ క్రియేట్ చేసింది.



అనురాగ్ బసు డైరెక్షన్ లో కార్తీక్ ఆర్యన్ తో శ్రీలీల చేస్తున్న సినిమా ఇప్పటికే ఆషికి ఫ్రాంచైజ్ అనే టాక్ వచ్చింది. హిందీలో హిట్ పడితే శ్రీలీల కెరీర్ అక్కడ దూసుకెళ్లే ఛాన్స్ ఉంటుంది. ఐతే ఆ సినిమా ఎంతవరకు వచ్చింది అన్నది ఎప్పుడు రిలీజ్ అన్నది ఇంకా తేలలేదు. ఇలా తెలుగు, తమిళ్, హిందీ సినిమాలతో శ్రీలీల మరోసారి ఆడియన్స్ ని ఇంప్రెస్ చేసే ప్రయత్నాల్లో ఉంది. ఐతే చక్కనైన చుక్క లాంటి ఈ అమ్మడికి లక్ ఒక్కటే చిక్కట్లేదు అనిపిస్తుంది. అందం, అభినయం రెండిటితో పాటు డ్యాన్స్ లతో దుమ్ము దులిపేసే శ్రీలీలకు లక్ ఫేవర్ చేస్తే మాత్రం కచ్చితంగా సత్తా చాటే ఛాన్స్ ఉంటుంది. తెలుగుతో పాటు తమిళ, హిందీ సినిమాలు.. శ్రీలీల తిరిగి ఫాంలోకి వస్తే తెలుగులో కూడా ఆమెకు మరిన్ని క్రేజీ ఛాన్స్ లు వచ్చే అవకాశం ఉంటుంది. చివరగా రవితేజతో మాస్ జాతర సినిమా చేసిన శ్రీలీల ఉస్తాద్ తర్వాతనే మరో సినిమా సైన్ చేయాలని చూస్తుంది. తెలుగు నుంచి పాన్ ఇండియా రిలీజ్ అవుతున్న సినిమాలకు తన మొదటి ప్రాధాన్యత ఇస్తుంది శ్రీలీల. తెలుగుతో పాటు తమిళ్, హిందీ సినిమాలు చేస్తున్న అమ్మడు సౌత్ నార్త్ అనే తేడా లేకుండా అందరి మనసులు గెలుచుకోవాలని చూస్తుంది. టాలీవుడ్ లో ఇప్పటికే స్టార్ స్టేటస్ అందుకున్న శ్రీలీల కథల ఎంపికలో కాస్త జాగ్రత్త పడితే బాగుంటుంది. స్టార్ సినిమాల్లో కేవలం పాటలు, డ్యాన్స్ ల కోసం అన్నట్టు అయితే మాత్రం అమ్మడు వెనకబడే ఛాన్స్ ఉంటుంది. తెలుగులో మిగతా హీరోయిన్స్ తో పాటు శ్రీలీల టఫ్ ఫైట్ ఇస్తున్నా వరుస ఫ్లాప్ ల వల్ల ఆమెతో సినిమా చేయాలంటే ఆలోచిస్తున్నారు మేకర్స్. అందుకే ఒక్క హిట్టు పడితే అమ్మడు మళ్లీ తిరిగి ఫాంలోకి వచ్చేస్తుంది.

# తమకంటే ముందే చెల్లెళ్లకు వివాహాలు చేస్తున్న హీరోయిన్స్..


సాధారణంగా ఎక్కడైనా సరే వివాహం అంటే ఇంట్లో పెద్ద వాళ్లకు వివాహం చేసి ఆ తర్వాత చిన్నవాళ్లు వివాహం చేసుకుంటారు. ఒకవేళ అబ్బాయి, అమ్మాయి ఆ ఇంట్లో ఉన్నట్లయితే ముందుగా అమ్మాయికి వివాహం చేసి, ఆ తర్వాత అబ్బాయి వివాహం చేసుకుంటారు. ఇకపోతే సెలబ్రిటీల విషయంలో ఇది విరుద్ధంగా జరుగుతోందనే చెప్పాలి. ముఖ్యంగా సినీ ఇండస్ట్రీలో ఉండగానే దీపం చక్కబెట్టుకోవాలనే నేపథ్యంలో ముందుగా తాము వివాహం




చేసుకోకుండా. తమ చెల్లెళ్లకు వివాహం చేసి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు కొంతమంది హీరోయిన్లు. మరి తమకంటే ముందే తమ చెల్లెళ్లకు వివాహాలు చేసిన ఆ సెలబ్రిటీస్ ఎవరో ఎప్పుడు చూద్దాం. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో లేడీ పవర్ స్టార్ అనే ట్యాగ్ సొంతం చేసుకున్న సాయి పల్లవి.. ప్రస్తుతం హిందీలో భారీ బడ్జెట్ చిత్రం రామాయణంలో నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే ఈమె నటించిన మరో చిత్రం మేరే రహో. ఈ ఏడాది జూన్లో విడుదల కాబోతోంది. ఇదిలా ఉండగా తమ కంటే ముందుగా తమ చెల్లెళ్లకు వివాహం చేసిన జాబితాలో నిలిచిన వారిలో సాయి పల్లవి కూడా ఒకరు. సాయి పల్లవి ప్రస్తుతం సినిమాల పైన ఫోకస్ పెట్టిన నేపథ్యంలో తన చెల్లెలు పూజా కన్నన్ కు వివాహం జరిపించింది. ముఖ్యంగా చెల్లెలికి దగ్గరుండి పెళ్లి చేయడమే కాకుండా ఆ పెళ్లిలో అన్ని తానై ముందుండి నడిపించింది. కాజల్ అగర్వాల్: ప్రముఖ హీరోయిన్ కాజల్ అగర్వాల్ సెకండ్ ఇన్నింగ్స్ లో కూడా వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిన విషయం తెలిసిందే. ఈమె కూడా తన చెల్లెలు ప్రముఖ హీరోయిన్ నిషా అగర్వాల్ కి తనకంటే ముందే వివాహం జరిపించింది. నిషా అగర్వాల్ కి ఒక కొడుకు కూడా జన్మించారు.

# బాలయ్య మూవీ ట్రెండింగ్‌కు కారణం అదే!

దళపతి విజయ్ కథానాయకుడిగా నటించిన భారీ యాక్షన్ డ్రామా 'జన నాయకుడు'. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ భారీ స్థాయిలో ప్రారంభించారు. జనవరి 9న భారీగా రిలీజ్ కాబోతోంది. హీరో విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన అనంతరం విడుదలవుతున్న సినిమా కావడం, విజయ్ చివరి సినిమా కావడంతో 'జన నాయకుడు' హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉంటే ఈ సినిమా రిలీజ్ టైమ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో బాలయ్య సినిమా ప్రస్తుతం ఓటీటీ ప్లాట్ ఫామ్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. దళపతి ఎగ్జిట్! అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో నందమూరి బాలకృష్ణ నటించిన మూవీ ఇది. 2023లో విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. తొలి సారి బాలయ్య తన వయసుకు తగ్గ పాత్రలో నటించడం, క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా సాగడంతో ఫ్యాన్స్ ఎంజాయ్‌చేశారు. బాక్సాఫీస్ వద్ద కాసుల



వర్షం కురిపించారు. రెండేళ్ల క్రితం విడుదలైన ఈ మూవీ ఇప్పుడు ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్‌ప్రైమ్ వీడియోలో టాప్‌లో ట్రెండ్ అవుతుండటం చర్చనీయాంశంగా మారింది. కారణం విజయ్ 'జన నాయకుడు'. విజయ్ నటించిన చివరి సినిమా ఇది. ఈ మూవీ బాలయ్య 'భగవంత్ కేసరి'కి రీమేక్ అని గత కొన్ని రోజులుగా వార్తలు షికారు చేసిన విషయం తెలిసిందే. దీనిపై రెండు చిత్రాలకు సంబంధించిన దర్శకులు ఒకే విధంగా స్పందించి సస్పెన్స్‌కు తెరదించకపోవడంతో ఆ ప్రచారం కంటిన్యూ అవుతూ వచ్చింది. అయితే సినిమా రిలీజ్ నేపథ్యంలో విడుదల చేసిన ట్రైలర్ 'జన నాయకుడు' పక్కాగా తెలుగు హిట్ ఫిల్మ్ 'భగవంత్ కేసరి' రీమేక్ అంటూ క్లారిటీ ఇచ్చేసింది. దీంతో ప్రేక్షకులు రెండు సినిమాల మధ్య ఉన్న పోలికలని నిశితంగా పరిశీలిస్తున్నారు. కొంత మంది ఎలాంటి మార్పులు చేయకుండా కాపీ చేశారని కామెంట్‌లు చేస్తుంటే మరి కొంత మంది మాత్రం కొన్ని మార్పులు చేసినప్పటికీ రెండు సినిమాల మధ్య ఎలాంటి వ్యత్యాసం కనిపించడం లేదంటున్ఆరు. అయితే బాలయ్య క్యారెక్టర్‌ని మలిచిన తీరు, ఆ స్వాగ్ మాత్రం ఇందులో మిస్ అయిందని, ఆ విషయంలో 'జన నాయకుడు' వెనకబడ్డాడని సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేస్తున్నారు. విజయ్ పొలిటికల్ ఎంట్రీకి ఉపయోగపడే విధంగా కథలో మార్పులు చేశారని, అదే విధంగా పొలిటికల్ పంచ్‌లు బాగా దట్టించారని, కోర్ స్టోరీలో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని నెట్టింట వాళ్లు ల్లో ఉత్తమ తెలుగు సినిమా విభాగంలో అవార్డుని దక్కించుకున్న విషయం తెలిసిందే.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**